POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)


సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 2
సంచిక 35

వార్షిక చందా 300/-రూ॥

www.akhbarbadrqadian.in

31 ఆగష్టు 2017, 08 జుల్ ఖాయిదా1438హి.ఖ, 31 జహూర్ 1396, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

## డిప్టి అబ్దుల్లాహ్ ఆథమ్‌ను గూర్చి గల భవిష్యవాణి కూడ ఎంతో స్పష్టముగా పూర్తి అయినది.

## ఎంతో స్పష్టముగా పూర్తిగావించ బడినటువంటి భవిష్యవాణులపై ఆరోపణలు చేయువారిని దేవుడు శపించుగాకా!.

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

23వ నిదర్శనము: డిప్టి అబ్దుల్లాహ్ ఆథమ్‌ను గూర్చి గల భవిష్యవాణి. ఇది కూడ ఎంతో స్పష్టముగా పూర్తి అయినది. వాస్తవానికి ఇందులో రెండు భవిష్యవాణులు గలవు. మొదటిది: అతడు 15 మాసాలలో మరణించును. రెండవది: ఒకవేళ అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి నవూజూబిల్లాహ్ దజ్జాల్ అని ప్రచురించిన ప్రచురణను వెనకకు తీసుకున్నచో అతడు 15 మాసాల వ్యవధిలో మరణించడు.+ నేను ముందుగా తెల్పినట్లు అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి "అంతర్మథన బైబిల్" అనే పుస్తకములో దజ్జాల్ అని పేర్కొనడం జరిగింది. ఈ కారణం చేతనే అతని మరణంను గూర్చి భవిష్యవాణి వెలువడింది. ఆథమ్ 15 మాసాలలో మరణించునని ఆ భవిష్యవాణిలో గలదు, ఇది అక్షర సత్యం. కాని ఈ భవిష్యవాణికి ఒక నిబంధన గలదు. ఆ నిబంధన పదాలు ఈ విధముగా గలవు. "నిబంధన ఏమిటనగా అతడు సత్యమును అంగీకరించనిచో" కాని ఆథమ్ ఆ సమావేశంలోనే సత్యమును అంగీకరించడం జరిగింది. ఎంతో భయభక్తులతో తన నాలుకను బయటకు తీసి తన రెండు చేతులతో తన రెండు చెవులను పట్టుకొని దజ్జాల్ అని వ్రాసినందుకు ప్రాయశ్చిత్తం చేసుకొనెను. అతని ఈ చర్యకు ఒక్కరు ఇద్దరు గాకా ఆ సమావేశంలో కూర్చున 60 నుండి 70 మంది వరకు గల సభికులు ప్రత్యక్ష సాక్ష్యం. వారిలో సగం మంది క్రైస్తవులు, సగం మంది ముస్లింలు. దజ్జాల్ అని వ్రాసినందుకు ఆథమ్ ప్రాయశ్చిత్తం చేసుకున్న సమయంలో గల సభికులలో సుమారుగా 50 మంది నేటికి జీవించే యున్నారు. అతని మరణం వరకు మరల అలాంటి పదాలను అతడు ఏనాడు పలుకలేదు. ఇంత స్పష్టముగా ఆథమ్ 60 నుండి 70 మంది వరకు గల సభికుల ముందు ప్రయాశ్చిత్తం చేసుకోగా అతడు ప్రాయశ్చిత్తమే చేసుకోలేదని ప్రచారం చేయడం ఇది ఎంతటి సిగ్గుమాలిన, దురదృష్టకరమైన, అవిశ్వాస చర్యయో ఒక్కసారి ఆలోచించండి. దజ్జాల్ అనే పదం వలనే దేవునికి అంతటి ఆగ్రహం కల్గింది. అందువలనే ఈ భవిష్యవాణి అవతరించింది. ఆ పదం నుండే ప్రాయశ్చిత్తం చేసుకోవాలని నిబంధన గలదు. అతడు ఇస్లాంను స్వీకరించాలని ఆ భవిష్యవాణిలో ఎక్కడ పేర్కొనబడలేదు. మొత్తానికి అతడు ఎంతో భయభక్తులతో ఆ పదం నుండి ప్రాయశ్చిత్తం చేసుకోగానే అల్లాహ్ తాలా కూడ తన కరుణతో అతనిని క్షమించి వేసెను. ఆథమ్ ఇస్లాంను స్వీకరించనంత వరకు అతడు మరణంనుండి తప్పించుకోలేడని దైవవాణిలో ఎక్కడ పేర్కొనబడ లేదు. ఎందుకనగా ఇస్లాంను వ్యతిరేకించుటలో క్రైస్తవులందరు ముందుండిరి. అల్లాహ్ తాలా ఇస్లాం కోసం ఎవ్వరిని కూడ బలవంతపెట్టడు. ఫలాన వ్యక్తి ఫలాన సమయం వరకు ఇస్లాంను స్వీకరించనిచో నాశనమగుననే భవిష్యవాణి పూర్తిగా ఆశాస్త్రీయమైదిగా చెప్పుకోబడును. ఇస్లాంను దూషించు వారు ఈ ప్రపంచములో ఎందరో గలరు. కేవలం ఇస్లాంను దూషించినందుకే ఈ ప్రపంచములో ఎవరిపై దేవుని ఆగ్రహం అవతరించదను విషయంను నేను పదే పదే తెలుపాను. అలాంటి వారి పాప పరిహారము ప్రళయకాలమున వారికి ఇవ్వబడును. ఇలాంటి పరిస్థితులలో ఇస్లాంను దూషించిన వారందరిని వదిలి వేసి కేవలం ఆథమ్ మరణంను గూర్చి భవిష్యవాణి చేయడంలో గల ప్రత్యేక ఏమిటి?. భవిష్యవాణి అవతరించుటకు గల ముఖ్య కారణం అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కీర్తి ప్రతిష్టను భంగపర్చుతూ దజ్జాల్ అనే పదమును వాడడం జరిగింది. పైగా అతడు 60 నుండి 70 మంది గల సమావేశములో అందరి ముందు నేను ఆ పదమును ఉచ్చరించలేదని తెల్పుచూ ప్రాయశ్చిత్తంకు కూడ పాల్పడ్డాడు. ఆ సమావేశంలో ఎందరో గౌరవనీయూలు, సహృదయులు కూడ గలరు. అతడు ఆ పదం నుండి ప్రాయశ్చిత్తం చేసుకోని ప్రతి రోజు రోధించడం వలన అతడు దేవుని సన్నిధిలో క్షమించబడుటకు కారకుడైనాడు. అందువలనే అతని మరణం భవిష్యవాణి ప్రకారం పేర్కొనట్లుగా 15 మాసాలలో కాకుండా ఆ తరువాత కాలంలో నా జీవితంలోనే సంభవించినది. వాదోపవాధన రూపంలో జరిగిన చర్చ ప్రకారం నియమిత సమయంలో అతడు మరణించనంత మాత్రమున ఆ భవిష్యవాణి అసత్యమవుతుందా?. కాదు. ఆ భవిష్యవాణి ఎంతో స్పష్టముగా పూర్తి అయినది. ఎంతో స్పష్టముగా పూర్తిగావించ బడినటువంటి భవిష్యవాణులపై ఆరోపణలు చేయువారిని దేవుడు శపించుగాకా!. ఒకవేళ వారు కోరుకున్నచో ఆథమ్ ప్రాయశ్చిత్తము చేసుకున్నట్లుగా నేను 40 మంది సాక్షులను ప్రవేశపెట్టగలను. అందుకే ఆథమ్ ప్రాయశ్చిత్తము చేయలేదని ఎక్కడా ప్రమాణం చేయలేదు. కాని ఎంతో మంది క్రైస్తవులు ప్రమాణం చేశారు, వాస్తవానికి హజ్రత్ మసీహ్ కూడ ఒక సమయంలో ప్రమాణం చేసెను. కావున ఈ చర్చను మనము ఇంతటితో ముగించినచో చాలా మంచిది. ఆథమ్ నేడు సజీవముగా లేడు, అతడు మరణించి బహుశా 11 సంవత్సరాలు గడిచాయి.

**(హఖీ ఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 221-223)**

---

+ నిబంధనతో కూడిన భవిష్యవాణి వలన అతనికి అవకాశం లభించినప్పుడు, అతడు ఆ అవకాశంతో కృతజ్ఞతలు తెలుపకుండా తనపై నుండి ఒక ఆపద తప్పిపోయినదని భావించి స్వయముగా నేను భయపడలేదని ప్రచారం చేసుకొనెను. భయపడలేదని అందరి ముందు ప్రమాణం చేయమని తెల్పినా కూడ అతడు క్రైస్తవ ధర్మములో ప్రమాణ ఆచారం లేదని తెల్పుచూ ప్రమాణం చేయకుండా తప్పించుకొని తిరుగుచూ సత్యాన్ని దాచిపెట్టాడు. వాస్తవానికి క్రైస్తవ ధర్మ పెద్దలెందరో ప్రమాణం చేశారు. చివరికి హజ్రత్ మసీహ్ కూడ ప్రమాణం చేసినట్లు మనకు బైబిల్ క్రొత్త నిబంధనలలో ఆధారం లభించును. పోలూస్ ప్రమాణం చేసెను, పర్తూస్ కూడ ప్రమాణం చేసెను. అయినా కూడ ఆథమ్ సత్యాన్ని దాచిపెట్టినందున అతడు త్వరలోనే మరణించుననే విషయమును అల్లాహ్ తాలా మరల నాపై బహిర్గతము చేసెను. అప్పుడే నేను ఈ విషయంను గూర్చి మరల ఒక ప్రకటణను ప్రచురించాను. రెండవ భవిష్యవాణి ప్రకారం నేను ప్రకటించిన ఆ ప్రకటన సమయం నుండి 15 మాసాల వ్యవధిలో ఆథమ్ మరణించడం వాస్తవం. మొత్తానికి అతడు సత్య మార్గమును విడిచి, వాస్తవాన్ని ప్రపంచానికి తెలియకుండా దాచిపెట్టినందుకు అల్లాహ్ తాలా ఆథమ్‌కు ఆ 15 మాసాల వ్యవధినే నిర్ధారించెను. అందువలనే మన వ్యతిరేకుల గృహాలలో నేడు సంతాప దినములు జరుపుకొనుచున్నారు.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:

## నాసిరాతుల్ అహ్మదియ్యా జర్మని ఆధ్వర్యంలో త్రైమాసిక పత్రిక “ గుల్దస్థా” ను ప్రారంభించు సందర్భమును పురస్కరించుకొని హుజూర్ అన్వర్ పంపిన సందేశము.

లండన్
20-03-2017

ప్రియమైన నాసిరాతుల్ అహ్మదియ్యా జర్మని....
అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు.

త్రైమాసిక పత్రిక అయినా “ గుల్దస్థా” ను ప్రారంభించు భాగ్యము మీకు లభించినదని తెలిసి ఆనందించాను. అల్లాహ్ తాలా మీకు అన్ని విధాలుగా శుభములు చేకూర్చు గాకా! ఆమీన్.

ఈ సందర్భమును పురస్కరించుకొని సందేశమును పంపమని సదర్ సాహిబా లజ్నా ఇమా అల్లాహ్ నన్ను కోరినారు. కావున మీ అందరికి నా సందేశమును పంపుచున్నాను.

“ఉపశాఖల నియామకంను అహ్మదియ్యా ఖిలాఫత్ శుభములలోని ఒక శుభముగా చెప్పుకోవచ్చును. జమాఅత్‌లో గల అన్ని స్థాయిల సభ్యులు ధార్మిక సేవకు ముందుకు రావడం కోసం మరియు తమలో ఉన్న విభిన్న సామర్థ్యముల ద్వారా ధార్మిక సేవా దృక్పథంను పెంపొందించుకోవడం కోసం హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) గారు ఈ ఉపశాఖలను ఏర్పాటు చేసిరి. లజ్నా ఇమా అల్లాహ్ కూడ జమాఅత్ ఉపశాఖలలో ఒక ఉపశాఖ. ఈ ఉపశాఖలో 15 సంవత్సరముల వరకు గల బాలికలను నాసిరాతుల్ అహ్మదియ్యాగా నామకరణం చేసి దాని కొమ్మగా చెప్పుకోవడం జరుగుతుంది. కావున మీరు కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ యొక్క నిశ్చల కార్యసిద్ధికి గల ఒక రూపమునకు భాగస్వాములు. ఇస్లాం మరియు అహ్మదియ్యత్ బోధనలను ప్రపంచములో వ్యాపింపజేయుటయే మీ కర్తవ్యం. అందుకై మీకు విశాల ధార్మిక పరిజ్ఞానం ఉండవలెను. తమ సిద్ధాంతాలను గూర్చి పూర్తి అవగాహణ కూడ ఉండాలి. అంతేగాకుండా ఇస్లాం విధానాలను పాటించువారై ఉండాలి. ఉదా॥ తమ వ్యక్తిత్వంను ప్రదర్శించు దుస్తువులు ధరించాలి. కౌమర దశకు చేరుకున్నచో ముసుగు, బుర్కా లేకుండా ఇంటి నుండి బయటకు వెళ్ళకూడదు. అసంస్కార సమావేశాల నుండి, సత్ప్రవర్తన లేని మిత్రుల నుండి, ఇంటర్నేట్ మొబైల్ ఫోన్ వ్యసనాల నుండి తమను తాము రక్షించుకొను వారు కావలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ పుస్తకము “ కిస్తి నూహ్” లో చెడు సహవాసాలను, చెడు సమావేశాలను వీడని వారిని హెచ్చరించడం జరిగింది. కావున ఈ బోధనలను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. నాసిరాతుల్ అహ్మదియ్యుల వయస్సు బోధనలు నేర్చుకునే వయస్సు. కావున తమ చదువుపై పూర్తి శ్రద్ధను పెంచుకొనుము. ఉజ్వల భవిష్యత్తు కోసం శ్రమిస్తూ, దుఆలు కూడ చేసుకొనుము. ధర్మము పట్ల మీ అభిమానం బహిర్గతమవునట్లుగా మీ దినచర్యలను సిద్ధము చేసుకొనుము. ఉదా॥ జుమా రోజు ఎం.టి.ఏ లో నా జుమా ప్రసంగం ప్రత్యక్ష ప్రసారమగునప్పుడు దానిని శ్రద్ధగా ఆలకించుటకు ప్రయత్నించుము. ప్రసంగం వైపు పూర్తి శ్రద్ధ కేంద్రీకృతమవుటకు కొన్ని కొన్ని విషయాలను వెను వెంటనే వ్రాసుకొనుటకు ప్రయత్నించాలి. అర్థము కాని విషయాలను ఇంట్లో ఉన్న పెద్ద వారిని అడిగి తెలుసుకోవాలి. ఫలితముగా మీకు వర్తమాన ఖలీఫాతో అనుబంధము పెరుగును. ధార్మిక విజ్ఞానం కూడ పెరుగును. ఆలోచనలు, కోరికలు పరిశుద్ధముగా ఉన్నప్పుడే ధార్మిక సేవలో, జమాఅత్ కార్యక్రమాలలో పాల్గొను ఉత్సాహం పటిష్టముగా కల్గును. మీరు ఎంత ఎక్కువగా ధార్మిక కార్యక్రమాలలో పాల్గొనుటకు ప్రయత్నించెదరో అంతే ఎక్కువ ప్రపంచ చెడుల నుండి కాపాడబడుదరనే విషయాన్ని గుర్తుంచుకోగలరు. వాటి వలనే మనశ్శాంతి లభించును. అప్పుడు ప్రచారం చేసినచో ప్రభావం చూపును.

ప్రతి సంచికలో కొంత భాగం ఖుర్ఆన్ మరియు అహదీస్‌లతో ప్రచురించుటకు పత్రిక నిర్వాహకులు కార్యచరణను రూపొందించుకోవాలి. ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశములను కూడ కొన్ని పేజిలలో ప్రచురించవలెను. మరి కొన్ని పేజీలు నా ప్రసంగం కోసం నిర్ణయించుకోగలరు. బాల్యం నుండే ఖిలాఫత్‌తో పటిష్ట అనుబంధమును పెంపొందించుకొనుటకు జుమా ప్రసంగమును ప్రశ్నోత్తర రూపంలో కూడ ప్రచురించ గలరు. అదే విధముగా పరిజ్ఞానమును పెంచుకొనుటకు, అన్వేషణలో ప్రేరణ పెరుగుటకు కావలసిన మార్గదర్శకాలను కూడ ప్రచురించగలరు. బాలికల నుండి చిన్న చిన్న వ్యాసాలు, గుణపాఠం నేర్పు కథలను తెప్పించి ప్రచురించగలరు. ఫలితముగా ఈ పత్రిక వారిదే నని వారు భావించెదరు. అంతేగాకా చదువుటలో వారికి ఆసక్తి కూడ పెరుగును. అల్లాహ్ తాలా మీకు ఈ సదవకాశంను కల్పించుగాకా! (ఆమీన్). ఇట్లు

మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్

## దుఆలు ఆమోదింపబడుటకు ఉత్తమమైన మార్గం

సియాల్కోట్ జిల్లాకు చెందిన ఒక వ్యక్తి బైఅత్ చేసిన తరువాత హుజూర్ మీ పవిత్రమైన వాక్కుల ద్వారా ఒక జపంను తెల్పగలరని వేడుకొనెను.

అందుకు హుజూర్ (అ) ఇలా ఉపదేశించిరి: “నమాజ్‌ను శ్రద్ధతో సల్పుము. ఎందుకనగా ఇదియే అన్ని సమస్యలకు మూల ఔషదం. అందులో అన్ని రకాల అభిరుచులు, సంపదలు గలవు. స్వచ్ఛమైన మనస్సుతో ఉపవాస దీక్షను పాటించుము. దాన ధర్మాలు చేయుము. దురూద్ మరియు ఇస్తిగ్‌ఫార్‌లను పఠించుము. తమ బంధువులతో సత్ప్రవర్తనతో వ్యవహరించుము. పొరుగు వారితో శ్రేయోభిలాషిగా నడుచుకొనుము. మానవులపైనే గాకా జంతువులపై కూడ దయను చూపుము. వాటిపై దౌర్జన్యం చేయకుము. ఎల్లప్పుడు దేవుని రక్షణను కోరుము. ఎందుకనగా ఎల్లప్పుడు అతని సన్నిధికి చేరని హృదయం అపవిత్రమైనది, అప్రయోజన కరమైనది. అది దూరము గావింపబడును. చూడుము ఒకవేళ దేవుడే కాపాడనిచో మానవుడు ఒక్క నిమిషం కూడ జీవించలేడు. పాతళ లోకం నుండి ఆకాశం పై వరకు మానవునికి శత్రువులు గలరు. ఒకవేళ అతడు కాపాడనిచో మానవుని పరిస్థితి ఎలా ఉండును. అల్లాహ్ తాలా సన్మార్గంపై స్థిరపర్చుటకు దుఆలు చేయుము. అతనికి రెండే ఉద్దేశములు గలవు. ఒకటి సన్మార్గం చూపడం, రెండవది దుర్మార్గంనకు వదిలి వేయడం. అతడు తెల్పినట్లుగా అనగా యుజిల్లు బిహి కసీరన్ వ యహది బిహి కసీరన్ కావున అతని ఉద్దేశములో దుర్మార్గపు దారిలో వదిలి వేయుట ఉన్నప్పుడు ఆ దుర్మార్గం నుండి కాపాడి సన్మార్గం చూపుమని ఎల్లప్పుడు దుఆ చేయాలి. మృదు స్వభావంను అలవర్చుకొనుము. ఎందుకనగా మృదు స్వభావంను అలవర్చుకున్న వారి పట్ల అల్లాహ్ తాలా కూడ మృదువుగా వ్యవహరించును. వాస్తవానికి ఏ కీటకానికి కూడ తమ వలన ఎలాంటి ఇబ్బంది కలుగకూడదని సత్యవంతులు తమ అడుగులను కూడ ఆచి తూచి నేలపై మోపుతుంటారు. మొత్తానికి మీ చేతుల ద్వారా, మీ కాళ్ళ ద్వారా, మీ ఇతర అవయవాల ద్వారా ఏవరికి కూడ ఏ విధమైన ఇబ్బంది కలుగకుండా చూసుకోగలరు. పదే పదే దుఆలు చేస్తూ ఉండగలరు.”

**(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 106, ప్రచురణ నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్ 2003)**

# జుమా ప్రసంగము

అల్లాహ్ తాలా అనుగ్రహము వలన నేటి నుండి ఇంగ్లాండ్ వార్షిక సభ (జల్స సాలానా) ప్రారంభమగుచున్నది. సభలో పాల్గొను వారు, ప్రపంచ నలు మూలలో ఉంటూ ఎం.టి.ఏ ద్వారా సభ కార్యక్రమాలను తిలకించు అహ్మదీయులందరు ఈ వార్షిక సభ అన్ని విధాలుగా విజయవంతమగుటకు, శుభప్రదమవుటకు ప్రత్యేకించి ఈ రోజులలో అధికముగా దుఆలు చేయగలరు. అదే విధముగా శత్రువుల కుట్రల నుండి కాపాడబడుటకు, జల్సా విజయవంతమగుటకు దుఆలతో పాటు స్థోమత గలవారు దాన ధర్మాలు కూడ చేయగలరు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన ఆగ్రహంను ప్రదర్శిస్తూ ఒక సంవత్సరము జల్సాను నిర్వహించక పోవుటకు కారణం కూడ ఆ కాలంలో జల్సాలో పాల్గొనేవారి ప్రవర్తన విధానం, వ్యవహార శైలి సరిగా లేకపోవడమే. అనగా జల్సాలో పాల్గొన్న అతిథులు తమ బాధ్యతలను, హక్కులను నెరవేర్చకుండా ప్రవర్తించూ, వ్యవహరించూ విధానమే వారి (అ) కి బాధ కల్గించి, ఆగ్రహానికి గురి చేసింది.

వాస్తవానికి జల్సాలో పాల్గొను ముఖ్యోద్దేశం నిష్టాపరతను పెంచుకోవడంతో పాటు దైవంతో తమ అనుబంధాన్ని పటిష్టము చేసుకోవడం. పరస్పరం తమ తమ హక్కులను చెల్లించుకుంటూ, ఒకరు మరొకరి కొరకు త్యాగాలు చేయు భావాలను, ప్రామాణికములను పెంచుకొనుటకు ప్రయత్నించడం.

అదే విధముగా సత్యాన్వేషణకై అనేకులు మన జల్సాలో పాల్గొనుటకు వచ్చెదరు. వారు ఎవరైనను వారికి ఆతిథ్యం కల్పించడం కూడ మన బాధ్యతయే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును కూడ మనకు బోధించిరి. అందువలనే వారు (అ) తమ సత్రములో పని చేయు సేవకులకు ఇట్లు ఉపదేశించిరి. మీకు తెలిసినను, తెలువకున్నను, చిన్న వారైనను, పెద్ద వారైనను, ధనవంతులైనను, పేదవారైనను ప్రతి ఒక్కరికి మీరు ఆతిథ్యం అందించాలి.

కొన్ని సార్లు అతిథులు ప్రత్యేక ప్రాంత అనుమతి కార్డులను తమ మిత్రులకు ఇస్తూంటారు. మీకు అనుమతించిన ప్రాంతాల కార్డులను ఇతరులకు ఇవ్వకుము. గతంలో ఇలాంటి సంఘటనలు జరిగాయి. తమ కార్డులను తమ మిత్రులకు, తమ బంధువులకు ఇచ్చారని తెలిసింది. ఇది చాలా తప్పుడు విధానం.

అదే విధముగా "అల్ ఖలమ్" అనే ప్రాజెక్టు కూడ రివ్యూయూ ఆఫ్ రిలీజియన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. పవిత్ర ఖుర్ఆన్‌లోని ఏదో ఒక సూక్తిని చేతితో వ్రాసే సువర్ణ అవకాశం కూడ లభించును. ఈ కార్యక్రమములో ప్రజలు ఎంతో ఉత్సాహముగా పాల్గొంటున్నారు. కావున ఆసక్తి ఉన్న వారు ఈ కార్యక్రమములో కూడ పాల్గొన వచ్చును.

అహ్మది ఉలమాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనల నుండి తమ ఉపన్యాసములను సమకూర్చుకుంటారు. అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉపదేశాలను, విజ్ఞానంతో కూడిన ఆధ్యాత్మిక పరమైన బోధనలను మనకు మనకు వినిపిస్తుంటారు. మనము వాటి నుండి ప్రయోజనం పొందినచో మన జీవితంలో ఒక విప్లవంను సృష్టించుకోవచ్చును. అల్లాహ్ తాలా జల్సాలో పాల్గొన్న వారందిరికి జల్సా లక్ష్యమును నెరవేర్చు భాగ్యము కల్పించుగాకా! (ఆమీన్).

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 28 జులై 2017 (28 వఫా 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ

అల్లాహ్ తాలా అనుగ్రహము వలన నేటి నుండి ఇంగ్లాండ్ వార్షిక సభ (జల్స సాలానా) ప్రారంభమగుచున్నది. సభలో పాల్గొను వారు, ప్రపంచ నలు మూలలో ఉంటూ ఎం.టి.ఏ ద్వారా సభ కార్యక్రమాలను తిలకించు అహ్మదీయులందరు ఈ వార్షిక సభ అన్ని విధాలుగా విజయవంతమగుటకు, శుభప్రదమవుటకు ప్రత్యేకించి ఈ రోజులలో అధికముగా దుఆలు చేయగలరు. అదే విధముగా శత్రువుల కుట్రల నుండి కాపాడబడుటకు, జల్సా విజయవంతమగుటకు దుఆలతో పాటు స్థోమత గలవారు దాన ధర్మాలు కూడ చేయగలరు.

గత జుమా ప్రసంగములో నేను జల్సాలో పాల్గొను అతిథుల ఆతిథ్య విధి, విధానాల వైపు సేవకులకు శ్రద్ధ చూపించాను. నేడు అతిథులపై గల బాధ్యతలను, వాటిని ఆచరించు విధి, విధానాలను గూర్చి కూడ అతిథులకు వివరించెదను.

అతిథులకు ఇస్లాం ధర్మము అనేక హక్కులను కల్పించినను, అది కేవలం ఒక్కరి బాధ్యతలను, హక్కులను మాత్రమే ఒక వర్గము వారికి గుర్తి చేసి మరొక వర్గంను మరిచిపోవు ధర్మము కాదు. ఇస్లాం ధర్మము సమన్యాయము, సమానత్వంను బోధించునటు వంటి ధర్మము. అందుకే అది రెండవ వర్గం వారిని కూడ మీపై గల బాధ్యతలను హక్కులను కూడ నెరవేర్చుమని ఆదేశిస్తుంది. ఎందుకనగా ఈ విధానమే సమాజంలో ప్రేమానురాగాలను, సోధరభావమును పెంపొందించుటకు మూల కారణమగును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన ఆగ్రహంను ప్రదర్శిస్తూ ఒక సంవత్సరము జల్సాను నిర్వహించక పోవుటకు కారణం కూడ ఆ కాలంలో జల్సాలో పాల్గొనేవారి ప్రవర్తన విధానం, వ్యవహార శైలి సరిగా లేకపోవడమే. అనగా జల్సాలో పాల్గొన్న అతిథులు తమ బాధ్యతలను, హక్కులను నెరవేర్చకుండా ప్రవర్తించూ, వ్యవహరించూ విధానమే వారి (అ) కి బాధ కల్గించి, ఆగ్రహానికి గురి చేసింది. జల్సాలో పాల్గొనేవారి వలన వారి (అ) కి ప్రత్యక్షముగా ఏదో బాధ కల్గినందు వలన వారు ఆగ్రహంనకు గురి కాలేదు. జల్సాలో పాల్గొన్న మీరు ఇతరుల హక్కులను చెల్లించడం లేదని, ఇతరుల హక్కులను చెల్లించక పోవడమే గాకుండా స్వార్థం, స్వప్రయోజనమును చూపిస్తున్నారని, ఇతరుల సౌకర్యములపై తమ సౌకర్యమునకు ప్రాధాన్యత నిస్తూన్నారని వారు (అ) వ్యక్త పర్చిరి. జల్సాలో పాల్గొన్న తరువాత కూడ మీరు ప్రాపంచిక జాతరకు వచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారని, వాస్తవానికి జల్సాలో పాల్గొను ముఖ్యోద్దేశం నిష్టాపరతను పెంచుకోవడంతో పాటు దైవంతో తమ అనుబంధాన్ని పటిష్టము చేసుకోవడం. పరస్పరం తమ తమ హక్కులను

చెల్లించుకుంటూ, ఒకరు మరొకరి కొరకు త్యాగాలు చేయు భావాలను, ప్రామాణికములను పెంచుకొనుటకు ప్రయత్నించడం. ఈ ప్రామాణికములను జల్సాలో పాల్గొన్న కొందరు పాటించకపోవడం వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి బాధను కల్గించింది. అందుకే ఈ విషయాన్ని వారు ఎంతో వివరముగా తెలియజేయడం జరిగింది.

(షహాదతుల్ ఖుర్అన్, రూహాని ఖజయిన్ సంపుటి 6, పుట 394-395)

కావున జల్సాలో పాల్గొనుటకు వచ్చే అతిథులు కేవలం అతిథుల వలే వ్యవహరిస్తూ విలాస వంతమైన, సౌకర్యప్రాయమైన అతిథి మర్యాధలను పొందుటకు ప్రయత్నించకుండా వారు తమలో త్యాగస్ఫూర్తి, దయాతత్వపు ప్రామాణికములను పెంచుకొనుటకు అన్ని విధాలుగా ప్రయత్నించాలి. అంతేగాకా జల్సా నిర్వాహణ లక్ష్యములను కూడ అనగా అల్లాహ్ తాలాతో అనుబంధమును పెంచుకోవడం, ఆధ్యాత్మికముగా అభివృద్ధి చెందడం, పరస్పరం సహకరించుకుంటూ తమ తమ హక్కులను నెరవేర్చడం వంటివాటిని వారు ఎల్లప్పుడు తమ ముందు ఉంచుకోవాలి.

అహ్మదియేతర అతిథులను కూడ మనము సగౌరవముగా చూసుకోవాలి. వారికి ఇచ్చే అతిథి మర్యాధలలో మన స్థాయికి అనుగుణముగా వారికి ఆతిథ్యం ఇచ్చుటకు ప్రయత్నించాలి. ప్రత్యేకించి కొన్ని జాతుల నాయకులు కూడ అతిథులుగా మన సభలలో పాల్గొందురు. కావున వారికి ప్రత్యేక శ్రద్ధతో ఆతిథ్యం ఇచ్చుటకు తగిన ఏర్పాట్లు చేయవలెను. ఎందుకనగా ఇతర జాతుల నాయకులు మీ వద్దకు వచ్చినప్పుడు వారిని గౌరవించుము, వారిని అభినందించుము, వారికి ఆతిథ్యంను అందించుమని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు ఉపదేశించిరి.

(సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ అదబ్, బాబ్ ఇజా అతాకుం కరీం ఖౌమన్ ఫఅక్రమూహూ హదీస్ 3712)

అదే విధముగా సత్యాన్వేషణకై అనేకులు మన జల్సాలో పాల్గొనుటకు వచ్చెదరు. వారు ఎవరైనను వారికి ఆతిథ్యం కల్పించడం కూడ మన బాధ్యతయే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును కూడ మనకు బోధించిరి. అందువలనే వారు (అ) తమ సత్రములో పని చేయు సేవకులకు ఇట్లు ఉపదేశించిరి. మీకు తెలిసినను, తెలువకున్నను, చిన్న వారైనను, పెద్ద వారైనను, ధనవంతులైనను, పేదవారైనను ప్రతి ఒక్కరికి మీరు ఆతిథ్యం అందించాలి.

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 226)

కాని ఒక అహ్మది జల్సా లో పాల్గొనుటకు వచ్చినచో తనను తాను ఒక అతిథిగా, ఒక యజమానిగా భావించుకోవాలి. అప్పుడే త్యాగస్ఫూర్తి, దాన గుణం రెండు పెరుగును. ఫలితముగా జల్సా వాతవరణం శాంతియుతముగా, ప్రేమానురాగాలతో, సోదరభావంతో నిండియుండును.

అతిథులు కూడ గృహస్థులకు అనుగుణముగా ఉండాలి కాని వారిని బాధించు విధముగా ఉండకూడదు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగానే ఉపదేశించిరి.

(సహీ బుఖారి, కితాబుల్ అదబ్, బాబ్ ఇక్రమూ అజ్జైయూఫ్, హదీస్ సంఖ్య 6135)

జల్సా వలన ఇక్కడ తాత్కాలిక ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. కావున వారికి శాశ్వత ఏర్పాట్లు గల ప్రాంతాలలో లభించే సౌకర్యాలు లభించడం సాధ్యము కాదు. అంతేగాకా ఇక్కడ సామూహిక వసతులు, కుటుంబ పరమైన వసతులను కూడ కల్పించడం జరిగింది. ఈ ఏర్పాట్లలో చాల వరకు సౌకర్యాలు ఉండక పోవచ్చును. జల్సాలో పాల్గొను అతిథుల కోసం ఆతిథ్య సేవలందించువారు కుటుంబ యజమానుల స్థాయిని కల్గి యుంటారు. కావున జమాఅత్ నుండి సేవలందించు వారిలో ఏవైనా లోపాలు, తప్పిదాలు కనిపించినచో వారిని మందలిస్తూ తమకు కావలసిన సౌకర్యాలను సమకూర్చు కోవచ్చుననే కోణంలో ఆలోచించేవారి ఆలోచనలు సరైనవి కావు. ఎందుకనగా ఈ జల్సాలో సేవలందించు సేవకులు, సేవకురాల్లు మన ఉద్యోగులు కారు. వీరు కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి అతిథులకు సేవలందించు అభిమానంతో స్వయముగా ముందుకు వచ్చారు. ఈ సేవకులలో అధికులు విద్యావంతులు, ధనికులు కూడ ఉన్నారు. అందుకే అతిథులు వారి అవసరానికి తగినట్లుగా ప్రేమతో, గౌరవంగా సేవకులతో వ్యవహరిస్తూ సదుపాయాలు పొందవలెను. ఒకవేళ ఏదేని కారణంతో సేవకులు ఆయా సౌకర్యాలను కల్పించలేమని విన్నవించుకున్నచో సాధరముగా వారి విన్నపమును ఆలకించవలెను. అదే విధముగా మన యువతి, యువకులు ఎంతో ఉత్సాహంతో సేవలందిస్తుంటారు. కొన్ని సందర్భాలలో కొందరు పెద్ద వయస్సు వారు వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తుంటారు, ఫలితముగా వారి మనోభావాలు దెబ్బతింటాయి. ఈ విధముగా ఈ పెద్దవారు వారిలో చెడు అభిప్రాయము కల్గుటకు కారకులగుదురు. కావున ఈ కోణంలో కూడ ప్రతి ఒక్కరు ఆలోచించవలెను. పెద్దలు కూడ పిన్న వయస్సు వారితో ప్రేమతో వ్యవహరించాలి.

నేను ముందుగా తెల్పినట్లుగా ఈ జల్సాలో పాల్గొనే ప్రతి అహ్మది కేవలం తనను తాను ఒక అతిథిగానే భావించుకోకూడదు. ఈ జల్సాలో పాల్గొనేవారందరు ఈ జల్సాలో పాల్గొని జల్సా శుభములను పొందుచు, తమ ఆధ్యాత్మికతలో అభివృద్ధి చెందుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆలకు వారసులగుటకు ప్రయత్నించవలెను. అంతేగాని చిన్న చిన్న ప్రాపంచిక సౌకర్యాలను సాధించుకొను ప్రయత్నంలో తమ సమయాన్ని వృధా చేసుకోకూడదు. వాటి కోసం పరిసరాలను ప్రభావితం చేయకూడదు. ఇక్కడ మరల సేవకులకు తెలియజేయునదేమనగా పరిస్థితులు ఏవిధముగా నున్నను, ఏవరైన ఎంత దురుసుగా ప్రవర్తించినను మీరు మాత్రం సంతోషంతో, సహనంతో, ఓర్పును ప్రదర్శిస్తూ సేవలందించ వలెను.

అతిథుల కోసం ఏర్పాటు చేసిన భోజనమును సంతోషంతో, కృతజ్ఞతతో అతిథులు భుజించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవలు చేసినచో శుభములు చేకూరునని భావించి, వివిధ కంపెనిలలో పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసేవారందరు ఉత్సాహంతో సెలవులు తీసుకొని ఈ విధముగా వంటలు చేయుచున్నారంటే వారిలో ఎంత అభిమానం గలదో ఒక్కసారి ఆలోచించండి. అందుకే వంటకాలలో రుచి కొంచం అటు ఇటు అయినను ఎలాంటి అభ్యంతరం తెలుపకుండా సంతోషంగా భుజించండి.

అదే విధముగా వంటలు పంపిణి చేసేవారు, భోజనం వడ్డించేవారు

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ఎంతో జాగ్రతగా వడ్డించాలని నేను మరొకసారి సేవకులకు సూచిస్తున్నాను. ఒకవేళ అతిథులు ఒకటికి పది సార్లు అడిగిన, తమకు ఇష్టమొచ్చిన కూరను వడ్డించమని అడిగిన సంతోషంతో వడ్డించుము. కొన్ని సార్లు భోజనం వడ్డించు ప్రాంతాలలో చిన్న చిన్న విషయాలపై అలకలు, కోపాలు ప్రదర్శిస్తుంటారు. అలా కాకుండా చూసుకోండి.

అదే విధముగా అతిథులు కూడ సాధ్యమైనంత త్వరగా భుజించి భోజన ప్రాంగణం నుండి వెళ్ళుటకు ప్రయత్నించాలి. ఫలితముగా ఇతరులు కూడ ప్రశాంతముగా భోజనం చేయుదురు. నిర్వాహకులు కూడ సాధ్యమైనంత వరకు తక్కువ సమయంలో ఎక్కువ అతిథులకు వడ్డించుటకు ప్రయత్నిస్తుంటారు. అందుకోసం ప్రాంతాన్ని పెంచుతుంటారు, విశాలము చేయుటకు ప్రయత్నిస్తారు, అయినా కూడ కొన్ని సార్లు అతిథులు ఎక్కువగా ఒకేసారి రావడం వలన ప్రాంతము ఇరుకుగా మారుతుంది. అతిథులు సహకరించినచో అందులో సౌలభ్యంను ఏర్పాటు చేయవచ్చును. అతిథుల కోసం సాధ్యమైనంత వరకు స్నానపు గదులను, మరుగుదొడ్లను కూడ చాలా ఉత్తమమైన రీతిలో నిర్మించబడును. కాని అవి తాత్కాలికముగా ఏర్పాటు చేయడం వలన కొన్ని సార్లు వాటి వలన అతిథులకు కూడ ఇబ్బందులు ఎదురవుతుంటాయి. కావున సమయ స్ఫూర్తితో వ్యవహరిస్తూ ఆయా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి. స్నానపు గదుల కోసం ఏర్పాటు చేసిన డ్రైనేజి పైపు పగిలినట్లు నాకు రాత్రి వేళలోనే నివేధిక అందినది. పలితముగా డ్రైనేజి గుంతలు మూసుకపోవడం వలన కొంత సమయం వరకు ఆయా స్నానపు గదులను నిలిపివేయవలసి వచ్చింది. దీని వలన అతిథులకు కూడ కొంత మేరకు ఇబ్బంది కల్గవచ్చును. అందుకు సంబంధించిన శాఖ వారు డ్రైనేజి పైపు నిర్మాణంను మరల ఏర్పాటు చేయుచున్నారు. కావున దాని నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు అతిథులకు ఇబ్బంది కల్గ వచ్చును. అదే విధముగా నేను గత జుమా ప్రసంగములో తెల్పినట్లు పార్కింగ్ నిర్వాహాణలో కూడ సౌకర్యము కల్పించుటకు ఈ సారి విన్నూత్న ప్రయత్నం చేపట్టారు. నాకు అందిన నివేధిక ప్రకారం పార్కింగ్ నిర్వాహణలో చేసిన మార్పుల వలన చాలా వరకు ప్రయోజనం చేకూరుతుంది. అంతేగాకా గతంలో రద్దిగా ఉండే ట్రాపిక్ ఈ మార్పుల వలన రద్ది తక్కువై చాలా సులువుగా, సమయానుకూలముగా చేరుకుంటున్నట్లు కూడ వార్తలు అందుచున్నాయి. అయినా కూడ ఈ మూడు రోజులు ఇదే విధముగా పార్కింగ్ నిర్వాహణలో, ప్రయాణంలో నిర్వాహకులకు సహకరించాలని కోరుచున్నాను. అంతేగాకా అతిథులు కార్లను పార్కింగ్ చేయునప్పుడు, జల్సా ప్రాంగణములోకి ప్రవేశించునప్పుడు క్యూ పద్ధతి పాటించమని కోరినప్పుడు తప్పకుండా క్యూ పద్ధతిని అవలంభించాలి. నేను ముందుగా తెల్పినట్లుగా పార్కింగ్ కోసం ఈ సంవత్సరము విశాలమైన మైదానమును ఏర్పాటు చేయడమైనది. అక్కడి నుండి బస్సుల ద్వారా జల్సా ప్రాంగణమునకు అతిథులను తరలించడం జరుగును. ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరు తప్పకుండా సహకరించగలరు. సహకరించినచో ఏలాంటి రద్ది సమస్య లేకుండా త్వరగా జల్సా ప్రాంగణము వరకు చేరుకోవచ్చును. సాధారణముగా ప్రజలు జుమా రోజు ఆలస్యముగా చేరుకుందురు. చివరి సమయం వరకు వస్తూనే ఉంటారు. అతిథులు ఇంకా వస్తూనే ఉన్నారు కావున మీరు ఆలస్యముగా రమ్ము అని కొన్ని సందర్భాలలో నన్ను కూడ కోరడం జరుగుతుంది. కాని ఈ సంవత్సరము అలా కోరలేదు, దీని దృష్ట్య ఈ సంవత్సరము ఏర్పాట్లు ప్రణాళిక బద్ధముగా చేసారని విశ్వసించవచ్చును. అందుకే ఈ విధముగా ఇక ముందు కూడ సహకరించినచో ఎలాంటి సమస్య తలెత్తదు.

నేను ముందుగా తెల్పినట్లు సమయంను దృష్టిలో ఉంచుకొని ప్రయాణంను ప్రారంభించగలరు. ఫలితముగా సమయానికి మీరు పార్కింగ్ ప్రాంతానికి చేరుకున్నచో అక్కడి నుండి మరల మిమ్ములను బస్సుల ద్వారా జల్సా ప్రాంగణము వరకు తీసుకరావడంలో సులువు ఏర్పడును.

అదే విధముగా రక్షణ పరమైన చర్యలు కూడ రోజు రోజుకు పెంచవలసి వస్తుంది. అందుకే చెకింగ్ చేయు సమయంలో కూడ పూర్తి సమనంతో సహకరించగలరు. ప్రవేశ ద్వారాల వద్ద జమాఅత్ కల్పించిన కార్డులను గాని, గుర్తింపు కార్డులను గాని, పరిచయ పత్రంను గాని తప్పక చూపగలరు. ఎన్ని సార్లు చూపమని అడిగిన చూపగలరు. మీ కార్డులను, ప్రత్యేక ప్రాంతాల అర్హత కార్డులను ఇతరులకు ఇవ్వకుము. కొన్ని సార్లు అతిథులు ప్రత్యేక ప్రాంత అనుమతి కార్డులను తమ మిత్రులకు ఇస్తూంటారు. మీకు అనుమతించిన ప్రాంతాల కార్డులను ఇతరులకు ఇవ్వకుము. గతంలో ఇలాంటి సంఘటణలు జరిగాయి. తమ కార్డులను తమ మిత్రులకు, తమ బంధువులకు ఇచ్చారని తెలిసింది. ఇది చాలా తప్పుడు విధానం. కొన్ని సందర్భాలలో సేవకులు, ఎంతో బాధ్యత గల పదవిదారులు కూడ ఇలాంటి తప్పులు చేస్తుంటారు. కావున కార్డులను పరిశీలించువారు వారి వద్ద ఉన్న కార్డులన్నింటిన క్షుణ్ణముగా పరిశీలించగలరు. కార్డులన్నింటిపై ఒకే పేరు, ఒకే చిరునామ ఉండవలెను.

అదే విధముగా ఈ సంవత్సరము జల్సా ప్రాంగణములోకి అతిథులు ఎవ్వరు కూడ మంచి నీళ్ళ బాటిల్స్ తీసుకపోకుండా సెక్యూరిటి సేవకులు అతిథులను అడ్డుకోగలరు. ఈ విషయంలో కూడ అతిథులు సహకరించగలరు. ఎందుకనగా ఈ సంవత్సరము ప్రభుత్వం నుండి హెచ్చరికలు అందినవి. ఇవన్ని రక్షణ పరమైన చర్యలే కావున అందరు సహకరించగలరు.

అదే విధముగా ప్రతి ఒక్కరు తమ కుడి, ఎడమల వైపు ముందు వెనుకాల కూడ పరిశీలన దృష్టితో చూడగలరు. ఇది చాలా ముఖ్యమైన


**Fazal Homeo Clinic**

*Dr.K.Mahboob Saheb* Cell: 9849243948

M.Sc.D.H.Sc,L.L.B.

CONSULTANT HOMEOPATH

Cpecialist in the Treatment of Chronic Diseases, Kidney Stones, Fits, Mental Diseases.

20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI



**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

చర్య. నేను ముందుగా తెల్పినట్లు జల్సా అన్ని విధాలుగా విజయవంతము కావలని ఈ రోజులలో ప్రత్యేకించి దుఆలు చేయగలరు. అనవసరముగా దారుల వెంట తిరుగకుండా జల్సా ప్రసంగాలను శ్రద్ధతో ఆలకించుము.

నిర్వాహకులకు, సేవకులకు నేను మరల సూచించునదేమనగా సాధ్యమైనంత వరకు అతిథులకు కావలసిన సదుపాయాలను కల్పించుటకు ప్రయత్నించుము. ఈ విషయమును నేను మీకు పదే పదే గుర్తు చేయుచున్నాను. కొన్ని సందర్భాలలో కొందరు అతిథులు, సేవకులు ఉదయం వేళ తినకుండానే, లేదా తొందరలో అలానే వస్తుంటారు. మరి కొందరికి ఉదయం అల్పహారము తీసుకునే అలవాటు ఉండదు. అలాంటి వారికి ఇక్కడి నిర్వాహణలో అప్పుడప్పుడు భోజనం ఆలస్యంగా వచ్చినచో ఆ నిరీక్షణలో వారి ఆరోగ్యం క్షీణించవచ్చును. అదే అదే విధముగా కొందరు వ్యాది గ్రస్థులు కూడ ఉంటారు. వారు చాలా సమయం వేచి ఉండలేరు. కావున ఇలాంటి వారిని దృష్టిలో ఉంచుకొని ఎల్లప్పుడు భోజనం వడ్డించు ప్రాంగణంలో ఏదో ఒక రకమైన అహారమును నిల్వ ఉంచుకోగలరు. అక్కడ కూడ ఒక్కరిద్దరు సేవకులు ఉండవలెను. ఒకవేళ ఏ అతిథికైన ఇలాంటి సమస్య ఎదురైనచో వారు వెంటనే వెళ్ళి త్వరగా భుజించి వచ్చి మరల జల్సా కార్యక్రమాలను శ్రద్ధగా ఆలకించవలెను.

అదే విధముగా జల్సా సమయంలో దుకాణములన్నింటిని మూసివేయు ఏర్పాట్లు నిర్వాహకులు చేయవలెను. ఏ స్టాల్‌లో గాని, దుకాణములో గాని ఎవ్వరు ఉండకూడదు. ముందుగా అక్కడ సెక్యూరిటి ఏర్పాట్లు ఉండవలెను. దుకాణ సముదాయాల నిర్వాహకుడు తగిన సెక్యూరిటిని ఏర్పాటు చేయాలి. అయినా కూడ కొందరికి నమ్మకం లేనిచో, వారి వద్ద విలువైన సామాగ్రి ఉన్నచో వారు దుకాణములో కూర్చోకుండా దుకాణమును మూసివేసి ఒక ప్రక్కకు నిలుచోని జల్సా కార్యక్రమాలను ఆలకించవలెను.

నేను మరల తెల్పు విషయమేమనగా ప్రతి సంవత్సరము వలే ఈ సంవత్సరము కూడ జమాఅత్ కొన్ని ప్రదర్శనలను నిర్వహిస్తున్నది. అందులో రియూయు ఆఫ్ రిలీజియన్‌కు చెందిన ప్రదర్శన కూడ గలదు. దాని ప్రక్కనే మసీహ్ మరణ వస్త్రపు ప్రదర్శన కూడ గలదు. ఈ అంశంపై ఉపన్యసించుటకు కొందరు ప్రముఖ ముస్లిమేతరులు కూడ వస్తున్నారు. ప్రశ్నలు, జవాబుల పరంపర కూడ కొనసాగును. ఈ విషయాలను గూర్చి ఆసక్తి ఉన్నవారు వీటి నుండి ప్రయోజనం పొందగలరు.

అదే విధముగా "అల్ ఖలమ్" అనే ప్రాజెక్టు కూడ రివ్యూయూ ఆఫ్ రిలీజియన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. పవిత్ర ఖుర్‌అన్‌లోని ఏదో ఒక సూక్తిని చేతితో వ్రాసే సువర్ణ అవకాశం కూడ లభించును. ఈ కార్యక్రమములో ప్రజలు ఎంతో ఉత్సాహముగా పాల్గొంటున్నారు. కావున ఆసక్తి ఉన్న వారు ఈ కార్యక్రమములో కూడ పాల్గొన వచ్చును.

అదే విధముగా పురావాస్తు శాఖ వారు ఈ సంవత్సరము పూర్వకాలపు విలువైన వస్తువుల ప్రదర్శన నిర్వహిస్తున్నారు. అవి కూడ చూడవలసినవి. అదే విధముగా చిత్ర ప్రదర్శనలో అరుదైన చిత్రములను ప్రదర్శించెదరు. కాని జల్సా సమయంలో ఇవన్నియు మూసివేసి ఉండును.

జల్సా కార్యక్రమాలను శ్రద్ధతో ఆలకించుము. ఉపన్యాసముల నుండి లాభములను పొందుము. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ఉలమాలు ఎంతో కష్టపడి ఉపన్యాసములు తయారు చేస్తుంటారు. వాటి నుండి తప్పక లాభములు పొందగలరు. తమకు నచ్చిన ఉపన్యాసములను, తాము మెచ్చిన ఉపన్యాసకుల ఉపన్యాసాలనే శ్రద్ధతో ఆలకించి ఇతరుల ఉపన్యాసములను వదిలివేయకూడదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " అందరు శ్రద్ధగా ఆలకించుడు. నేను నా జమాఅత్ సభ్యుల కోసం, నా కోసం, నా మనస్సు కోసం కోరునది ఇష్టపడునదేమనగా ఉపన్యాసాలలో ఉండే బాహ్యమైన మాటలకే పరిమితం కాకూడదు. ఉపన్యసించే వారు ఎంత అద్భుతముగా ఉపన్యసిస్తున్నారో చూడుము, ఆ పదాల అమరిక ఎంత భాగున్నదో చూడుము అనే స్థితికి చేరి తమ లక్ష్యమును మరిచి పోకూడదు. ఇలాంటి విషయాలను నేను ఇష్టపడను……… కల్పితాలను, కథనాలను నేను ఏ మాత్రం ఇష్టపడను. మనము చేయు ప్రతి పని అల్లాహ్ ప్రీతిని పొందేదై ఉండవలెని నేను భావిస్తున్నాను. ఇదే నా స్వాభావం, నా మనస్థత్వం. ప్రతీది అల్లాహ్ కొరకై యుండవలెను."

మరల వారిట్లు తెల్పిరి: " మనము మాట్లాడే ప్రతి మాట దేవుని కొరకై, అతని ప్రీతిని పొందుటటై ఉండవలెను. వినే ప్రతి విషయమును దేవుని వాక్యముగా భావించి శ్రద్ధగా ఆలకించుము. ఈ రోజు చాలా మంచిగా ఉపన్యాసించారు అనే పదాలతోనే మనము సమావేశం నుండి తీసుకవెళ్ళకూడదు. శ్రద్ధగా ఆలకించవలెను. వాటిని ఆచరించవలెనను సంకల్పముతో ఆలకించవలెను. కేవలం ఉసన్యసించే వారిని పొగుడుటకు వినకూడదు. …… ముసల్మానులలో క్షీణింపు దశ రావడంనకు ముఖ్య కారణం కూడ ఇదియే. అలా కానిచో ఎన్నో కాన్ఫరెన్సులు, ఎన్నో సమావేశాలు, ఎన్నో సభలు నిర్వహిస్తూనే ఉంటారు. అక్కడ ప్రముఖ వ్యాసకర్తలు తమ వ్యాసాలను, ఉపన్యాసములను వినిపించడం జరుగుతుంది. కవులు జాతుల విశిష్టతలపై కవితలు వినిపిస్తారు. అయినా కూడ అవి ఎందుకు ప్రభావం చూపడం లేదు. జాతులు అభివృద్ధి బాటలో పయణించుటకు బదులు క్షీణించు మార్గములలో పయణిస్తున్నాయి. అందులో గల వాస్తవమేమనగా ప్రజలు స్వచ్ఛతతో ఆయా సభలలో, సమావేశాలలో పాల్గొనరు." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 398-401)

ఈ ప్రాథమిక సూత్రాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. స్వచ్ఛతతో జల్సా కార్యక్రమాలలో పాల్గొనాలి. సాధ్యమైనంత వరకు మనము ఆచరించి చూపాలి అనే సంకల్పముతో ఉపన్యాసములను ఆలకించవలెను. అహ్మది ఉలమాలపై అల్లాహ్ తాలా అనుగ్రహం ఉన్నందు వలనే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనల నుండి తమ ఉపన్యాసములను సమకూర్చుకుంటారు. ఆ రచనల నుండి అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లం గారి ఉపదేశాలను మనకు వినిపించుటకు సేకరిస్తుంటారు. విజ్ఞానంతో కూడిన ఆధ్యాత్మిక పరమైన బోధనలను మనకు తెలియజేయుదురు. ఒకవేళ మనము వాటి నుండి ప్రయోజనం పొందుటకు పూర్తిగా ప్రయత్నించినచో మనం మన జీవితంలో ఒక విప్లవంను సృష్టించుకోవచ్చును. అల్లాహ్ తాలా జల్సాలో పాల్గొన్న వారందరికి జల్సా లక్ష్యమును నెరవేర్చు భాగ్యము కల్పించుగాకా!

(ఆమీన్).






## ఆ మహోపకారిపై నీవు ప్రతి రోజు వందల కొలది దురూదులు పంపుము

## -పవిత్ర ముహమ్మద్ ముస్తఫా ప్రవక్తల నాయకుడు.

కూర్పు: ఖురైష్ అబ్దుల్ హఖీం గారు, బెంగుళూరు.

భూమ్యాకాశముల సర్వాధిపతి హజ్రత్ ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లంను మానవజాతి మనుగడ కోసం సకల లోకాల కరుణామయుడిగా అవతరించెను. ఈ దృష్టితో చూసినచో వారి (స) పావనమైన ఉనికిలో కేవలం పరోపకార గుణము మనకు కొట్టొచ్చినట్లు కనిపించును. వారు (స) ప్రపంచము ముందు ప్రవేశ పెట్టిన జీవన సూత్రము, మానవ స్వభావ సంకేతమైన సంపూర్ణ దైవ గ్రంధము కూడ వారి ఉపకారాలలో ఒక ఉపకారముగా చెప్పుకోవచ్చును. మానవ జీవన సాఫల్యం కోసం వారు (స) ప్రపంచము ముందు ప్రవేశ పెట్టిన ధర్మ శాస్త్రములోని ప్రతి ఆదేశమును స్వయముగా వారు మనస్ఫూర్తిగా ఆచరించి చూపేవారు. ఆ ధర్మ శాస్త్రమును వారు తమ స్వరూపంలో ఒదింగుచుకొనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు ఏ విధముగా ఉండేవి? అని ఒక సందర్భములో ఒక అనుచరుడు హజ్రత్ ఆయిషా రజి యల్లాహు అనుహా ను ప్రశ్నించగా, **"కాన ఖులుఖుహు ఖుర్ఆన్"** అనగా పవిత్ర ఖుర్ఆన్ వారి (స) గుణగణాలన్నింటిని ఉత్తమ లక్షణాలని పేర్కొనడంను మీరు గమనించలేదా? అని సమాధానం ఇచ్చిరి.

వారు (స) అవతరించిన ఆ అంధాకార కాలంలో నలువైపుల ఇతర ఆరాధనలతో పాటు మార్గభ్రష్టత్వం, మానవ పూజలు భగవంతుని, భక్తుల అనుసంధానమును తుంచివేసినవి. అలాంటి గాఢ అంధాకారములో స్వచ్ఛమైన దైవారాధనయే తన అవతరణ లక్ష్యముగా ప్రకటించుకొనెను. ఆ అద్వితీయ లక్ష్యయ సాధన వారు (స) నిరాటంకముగా ధన, మాన, ప్రాణ త్యాగాలు చేస్తూ దైవ సన్నిధిలో ఎంతో ఉద్వేగభరితముగా దుఆలు చేసేవారు. వారి దుఆల స్థితిని చూసిన కరుణామయుడైన అల్లాహ్ **" ల అల్లక బాఖిఉ న్నఫ్సక అల్లా యకూనూ మోమినీన్"** అని ఓదార్చెను.

అనగా "ఓ ముహమ్మద్ ! ఈ జనులు విశ్వసించడం లేదని నీవు నీ ప్రాణానికి హాని తలపెట్టుకుందువా!."

ప్రవక్తల చరిత్రలోనే ఏ ప్రవక్త కోసం అల్లాహ్ తాలా ఇలాంటి పదాలను ఉచ్చరించలేదు, ఇంతగా ఆంధోళన చెందలేదు.

సయ్యద్నా వ మౌలాన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

" అందుకే నేను ఎల్లప్పుడు ఆశ్చర్యదృష్టితో చూస్తూంటాను, ఈ అరబ్బీ ప్రవక్త, వీరి నామము ముహమ్మద్ (స.అస).(వారిపై వేల వేల దురూద్‌లు, శుభములు) ఎంతటి ప్రతిభావంతుడైన ప్రవక్త. వారిలో గల ప్రతిభపు శిఖర స్థాయి ఎంతకు అంతు చిక్కడం లేదు, మరియు వారి దైవశక్తి సామర్థ్యముల ప్రభావంను ఏ మానవుడు కూడ అంచనా వేయలేక పోవుచున్నాడు. విచారకరము! వారి ప్రతిష్ఠతను గుర్తించవలసిన విధముగా గుర్తించ లేకపోయిరి. ప్రపంచములో కనుమరుగైన దైవారాధనను కేవలం ఆ శూరుడొక్కడే మరల ప్రపంచము నందు తెచ్చి స్థాపించెను. వారు దేవున్ని అనంతముగా పూజించిరి. మరియు మానవ జాతి శ్రేయస్సు కొరకు అశేషముగా తమ ప్రాణాలను అర్పించిరి. అందుకే వారి హృదయ ఆంతర్యమును తెలుసుకున్న అల్లాహ్ తాలా ప్రవక్తలందరి పైన, పూర్వీకులందరి పైన, చివరులందరి పైన వారికే అధిక ప్రాధాన్యతను కల్పించెను. అంతేగాకా వారి ఆశయాలన్నింటిని వారి జీవితంలోనే పూర్తి చేసి చూపెను. అనుగ్రహాములన్నింటికి వారు ఒక్కరే మూలాధారము, వారి వైభవమును స్వీకరించకుండా ఏవరైన ఏ అనుగ్రహమును గూర్చి వాగ్దానం చేసినచో అట్టి వ్యక్తి మానవుడు కాకుండ షైతాన్ సంతానమగును. ఎందుకనగా అనుగ్రహాములన్నింటికి వారినే అధిపతిని చేయడమైనది. మరియు అన్ని రకాల వివేకముల సంపధంతయు వారికే సమర్పించ బడినది. వారి మాధ్యమముగా ఆ సంపధను పొందని వారు సదా దురదృష్టవంతులు, వారి ఎదుట మనము ఎంతటి వారము, వారి స్థాయి ముందు మన స్థాయి ఎంతటిది. ఆ ప్రవక్త నుండే స్వచ్ఛమైన దైవారాధనను పొందినామని ఒకవేళ మనము అంగీకరించనిచో మనము ఆ అదృష్టమును తిరస్కరించిన వారము అగుదుము. సర్వాంతర్యాముడైన ఆ పరమాత్ముని ఆనవాళ్ళు కూడ ఈ సందేశహరుని ద్వారానే, వారి తెజస్సు ద్వారానే మనము లభించినవి. మరియు దేవుని సంభాషణల, సత్యస్వప్నాల అనుగ్రహపు రేఖలను కూడ మనము ఈ గౌరవనీయులైన ప్రవక్త ద్వారనే పొందినాము. ఆ విశిష్ఠ మార్గదర్శకుడి వెలుగులు సూర్యకిరణాల వలే మనపై విరజిమ్ముచున్నాయి. ఆ వెలుగులకు భిన్నముగా నిలిచి ఉన్నంత వరకు మనము కూడ ప్రకాశించగలము."

(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 118-121)

విమర్శకులలో ఒకరైన సర్ విలియం ముయూర్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనేక చోట్ల విమర్శిస్తూనే తన పుస్తకములో ఒక చోట వాస్తవాన్ని ఈ విధముగా వ్రాసెను:

" వారి (స) విశిష్టతలలో ఔదార్యమును ప్రధానముగా చెప్పుకోవచ్చును. అతి సాధారణమైన అనుచరుల పట్ల కూడ వారు ఆ విశిష్టతను ప్రదర్శించేవారు. బిడియం, కనికరము, సహనము, దాతృత్వము, వినయం వారి విశిష్టతలలో ప్రముఖమైనవి. వాటి వలనే వారు తమ ప్రాంతములో ప్రతి ఒక్కరిని తమ విశ్వాస పాత్రులుగా మల్చుకోసాగిరి. తిరస్కరణ వారికి నచ్చని లక్షణం. ఒకవేళ ఏ నిస్సహాయునికైన సహాయం చేయలేని స్థితిలో ఉన్నచో వారు నిశబ్ధమునకే అధిక ప్రాముఖ్యనిచ్చే వారు. వారు ఏ విందు భోజనమును ఏనాడు తిరస్కరించినట్లు మనము వినలేదు. ఎంతటి సాధారణమైనను స్వీకరించేవారు. వారికి పంపిన ఏ బహుమానమును కూడ వారు తిరిగి పంపినట్లు మనము ఎక్కడా వినలేదు. అది ఎంత చిన్న బహుమానమైనను స్వీకరించేవారు. వారి వద్ద ఏకమైన ప్రతి ఒక్కరు తమను తాము ఒక ప్రత్యేక వ్యక్తిగా భావించు కొనునట్లు వ్యవహరించడం వారి అతి శ్రేష్ఠమైన సులక్షణం. ఒకవేళ ఎవరైన తన పనిలో విజయము సాధించినచో ఎంతో ఉత్సాహముతో వారితో కరచాలము చేసి, వారిని కౌగిలించుకొని అభినందించే వారు. విఫలం చెందిన, కష్టాలలో ఉన్నవారి పట్ల ఎంతో సానుభూతిని తెలుపేవారు. పిల్లల పట్ల కూడ ఎంతో వాత్సల్యమును చూపెవారు. విధులలో ఆడుకునే పిల్లలకు సలాం చేయడంలో ఏ విధముగాను సిగ్గుపడేవారు కాదు. కరువు సమయాలలో ఇతరులకు తమ గృహములో భోజన సదుపాయాలు కల్పించేవారు. అందరికి సౌకర్యము కల్పించుటకు అన్ని వేళల ప్రయత్నించే వారు. మృదు స్వభావం, దయాళుతత్వం ఎల్లప్పుడు వారి వ్యక్తిత్వంలో మనకు ప్రత్యేకముగా కనిపిస్తుంటాయి. ముహమ్మద్ ( సల్లల్లాహు అలైహి వసల్లం) ఒక నమ్మకమైన మిత్రులు, వారు అబూబకర్ (ర) తో ఒక సోదరుని కన్న అధికముగా ప్రేమించెను. అలి పట్ల ఒక తండ్రి వలే కరుణను ప్రదర్శించెను. విముక్తి పొందిన బానిస జైద్‌కు తన తల్లి దండ్రులను కాదని, మక్కాలో

ఆ దయాళుతత్వపు ప్రవక్తతో ఉండుటకే ప్రాధాన్యత చూపునంతగా వారి (స) పై అభిమానం కల్గినది. తన పోషకుని చేయి పట్టుకొని " నేను మిమ్ములను వదిలి ఉండలేను, మీరే నా తల్లి దండ్రులని" చెప్పుకునే స్థాయికి చేర్చినది. ఈ మిత్రుత్వ అనుబంధము జైద్ మరణం వరకు కొనసాగింది. జైద్ మరణం తరువాత అతని కుమారుడు ఉసామ పట్ల కూడ జైద్‌పై గల అభిమానం వారు ఎల్లప్పుడు ప్రేమను చూపించేవారు. ఉస్మాన్ మరియు ఉమర్‌లకు కూడ వారి (స)తో ఒక ప్రత్యేక అనుబంధము ఉండేది. హుదేబియ ప్రాంతములో బైఅత్-ఏ- రిజ్వాన్ సమయంలో తమ పట్టుబడిన అల్లుని కోసం ప్రాణాలను సైతం త్యాగం చేయుటకు వారు చేసిన ప్రతిజ్ఞ ద్వారా వారి స్వచ్ఛమైన స్నేహంనకు ఒక ఉదాహరణ లభిస్తుంది. ఇలాంటి ప్రకంపణలు లేని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమ పూర్వక సందర్భాలను ఎన్నింటినో మనము చూపించవచ్చును. ఏనాడు కూడ అసందర్భాలలో ప్రేమను ప్రదర్శించలేదు. అన్ని వేళల సందర్భాను ప్రాయముగానే ప్రేమను ప్రదర్శించినట్లు మనకు ప్రతిబింభిస్తున్నది."

మరల వారిట్లు వ్రాసిరి: "వారు అధికారం పొందిన తరువాత కూడ తమ అధికారాన్ని సమతూల్యముగా, న్యాయబద్ధముగా ఉపయోగించిరి. ఒకవేళ వారు కోరుకున్నచో వారి వాగ్దానములను సంతోషముతో స్వీకరించని వారిని శిక్షించుటలో ఏ మాత్రం కనికరం చూపకుండా ఉండవలసినది. అంతేగాకా వారు మక్కాపై విజయము పొందిన తరువాత వారిని ఎంతగానో హింసించి, బాధ పెట్టిన మక్కా వాసులను చిత్రహింసలకు గురి చేస్తూ వారిపై ప్రతి కారం తీర్చుకొనుచూ వారి రక్తాలను ప్రవహింప చేయవలసినది. కాని ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) కేవలం ఒక్కరిద్దరు దోషులను తప్ప మిగిలిన వారందరిని మనస్ఫూర్తిగా క్షమించివేసిరి. గతంలో వారు అనుభవించిన చేదు జ్ఞాపకాలన్నింటిని ఒక్కసారిగా మర్చిపోయిరి. వారిని హేళన చేసినను, అవహసించినను, దౌర్జన్యము చేసినను, వారి పట్ల కౄరముగా ప్రవర్తించినను వారు (స) మాత్రం అందరితో సద్భావనతో వ్యవహరించిరి. మదీనాలో తిరస్కరించు వర్గం అనగా అబ్దుల్లాహ్ మరియు అతని సన్నిహితులు, సంవత్సారాల కొలది వారి (స) ప్రణాళికలలో ఆటంకములు ఏర్పర్చి, వారి అధికారమును బలహీన పర్చుటకు ఎన్నెన్నో ప్రయత్నాలు చేసినను చివరికి వారిని క్షమించివేసిరి. ఇది కూడ వారి ఘనతకు ఒక నిదర్శనం. అంతేగాకా వారి(స) ముందు తల బిరుసు తనంతో వ్యవహరించిన జాతులతో, అధికారములో ఉన్నప్పుడు తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శించిన వారితోను వారు (స) ఎంతో మృదువుగా వ్యవహరించిరి."

(సేకరణ: జుమా ప్రసంగము, ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ దివి:05-10-2012)

మానవత్వం మరియు శాంతి స్థాపనకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం తమ దైవ శక్తి సామార్థ్యములతో ప్రపంచము మొత్తమునకు ఐక్యమత్యం, సోదరభావం, ఉత్తమ ప్రవర్తనలు, ప్రేమాభిమానాలతో కూడిన పాఠమును ఎంత అద్భుతముగా బోధించిరనగా ప్రళయ కాలం వరకు ప్రతి మానవుడు ఆ బోధనలను తమపై ఉపకారముగా భావించును.

ప్రపంచ తొలినాళ్ళ నుండే మహిళలు నిస్సహాయులుగా, పీడితులుగా భావించబడుతుండిరి. అలాంటి పరిస్థితులలో ఆ మహోపకారిపై సర్వం అర్పించుదుము గాకా! వారు (స) కేవలం మహిళల హక్కులను చెల్లింపజేయడమే గాకా, తల్లి పాదాల క్రిందనే పిల్లలకు స్వర్గము గలదని హితబోధ చేసిరి. పవిత్ర ఖుర్ఆన్‌లో మహిళల హక్కులను గూర్చి ప్రస్తావించినట్లుగా పవిత్ర ఖుర్ఆన్ అవతరణకు ముందు మరే ఇతర దైవ గ్రంథములో కూడ అంత స్పష్టముగా ప్రస్తావించలేదు. పవిత్ర ఖుర్ఆన్ తప్ప మరే ఇతర గ్రంథము మహిళలకు గౌరవ మార్యదలను, కీర్తి ప్రతిష్టలను కల్పించలేదని ఖచ్చితముగా తెల్పగలము. నేడు ఖుర్ఆన్ కల్పించిన ఆ ఉపకారం వలనే ప్రతి మహిళ తన పూర్వికుల ఆస్థిలో నుండి భాగంను పొందుతుంది.

వారి అవతరణకు పూర్వం, వారి ప్రవక్తుత్వ మధ్య కాలంలో నిరుపేదలను, నిస్సహాయులను బానిసలుగా మార్చుకొని సంతలో పశువుల వలే వారిని అమ్మేవారు, కొనేవారు. ఆ పీడిత ప్రజల మనోభావాలకు, జీవితానికి ఎలాంటి విలువ ఉండేది కాదు. పైగా ఆ బానిసలను చిత్ర హింసలకు గురి చేస్తూ, వారిపై దౌర్జన్యమునకు పాల్పేడేవారు. అలాంటి మూర్ఖపు కాలంలో మనవత్వపు మహోపకారి అయిన మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే పవిత్ర ఖుర్ఆన్ ఆధారముగా ఆ అన్యాయము, అధర్మమునకు వ్యతిరేకముగా పోరాడుతు "తమ బానిసకు స్వాతంత్రము నిచ్చు వ్యక్తికి అల్లాహ్ తాలా బానిస యొక్క ప్రతి అవయవయునకు బదులుగా స్వాతంత్రమునిచ్చు వ్యక్తి అవయవములను నరకాగ్ని నుండి కాపాడును." అని ఉపదేశిస్తూ సమాజంలో వారి సమానత్వం కోసం విజయవంతమైన పథకమును చేపట్టిరి. (సహీ ముస్లిం).

ఈ విధముగా వారు (స) శతాబ్ధాల తరబడి బందించిన బానిస బంధమును శాశ్వతముగా తెంచివేసిరి. నేడు పెద్ద పెద్ద కంపనీల అధికారులు, నిర్వాహకులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఆదేశమును అనుసరించినచో ఎంత భాగుండును.

మన సకల లోకాలకు దయామయుడైన సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరొక ఉపకారం ఏమిటనగా సోదరభావంను, సు:ఖ శాంతులతో కూడిన వాతవరణమును నెలకొల్పుటకు మీ పొరుగు వారితో స్వచ్ఛమైన, సానుభూతి గల అనుబంధమును ఎల్లప్పటికి కొనసాగించుమని మనవులందరికి ఎంతో అద్భుతమైన సందేశమును అందించెను. ఒక సందర్భమున వారు (స) ఇట్లు తెల్పిరి: పొరుగు వారి హక్కులను చెల్లించుటలో జిబ్రాయిల్ నాపై ఎంత ఒత్తిడి చేయుచున్నాడనగా కొన్ని సందర్భాలలో బహుశా పొరుగు వారికి కూడ మన ఆస్థిలో భాగం ఉన్నదా అనే సంకోచం కల్గుతుంది.

మక్కా పట్టణముపై విజయము సాధించిన తరువాత వారి (స) ముందుకు వారిని మరియు వారి అనుచర వర్గమును అతి దారుణముగా హింసించిన శత్రువులను ప్రవేశపెట్టిరి. యుద్ధ చట్టం ప్రకారం వారిని ఒక తప్పుడు రేఖను తుడిచినట్లుగా తుడిచి వేయవచ్చును. కాని మన కరుణామయుడు, దయాసాగరుడు సల్లల్లాహు అలైహి వసల్లం ఆ శత్రువులను " లా తస్‌రీబ అలైకుముల్ యౌమ్" అని ఒక నూతన చరిత్రను సృష్టిస్తూ వారిని క్షమించివేసిరి. (రాబోవు సంచికలో)

## ప్రత్యేక ప్రార్ధనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

**ఇమామ్ మహ్దీ అన్వేషణలో ఇస్లాం ప్రపంచము :**

అల్లాహ్‌తాల సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా పదవిపై నియమించి, సంపూర్ణ, శాశ్వత ధర్మశాసనమైన పవిత్ర ఖుర్‌ఆన్ నొసంగి ప్రపంచము మొత్తమునకు కరుణామయునిగా చేసి పంపెను. ఫలితముగా ప్రకాశవంతమైన ఇస్లాం శిక్షణాకాంతులు ప్రపంచ అధిక భాగమును తన ఒడిలో చేర్చుకొనెను. హజ్రత్ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత వారి ఉత్తరాధికారులు, ధర్మసంస్కర్తల ద్వారా సుమారు వెయ్యి సంవత్సరముల వరకు ఈ శాంతిభద్రతలనిచ్చు శిక్షణ ప్రజ్వలించెను, రానురాను ముస్లింలు పవిత్ర ఖుర్‌ఆన్ భోధనలను, ప్రవక్త పద్ధతులను విస్మరించి దుష్కార్యములలో మునిగిన ఫలితముగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి "ఇస్లాం నామ మాత్రముగా మిగులును, పవిత్ర ఖుర్‌ఆన్ పదాల రూపంలో నుండును, వైభవోపేతమైన మస్‌జిద్‌లు నిండియుండును కాని దార్శనికత లోపించును. వారి మత గురువులు, భూమిపై అధములుగా పరిగణింపబడుచుందురు, ఉపద్రవము, ద్రోహము వారి నుండే పుట్టి వారివైపే తిరిగిపోవును" (మిష్కాత్ కితాబుల్ ఇల్మ్) పూర్తయ్యెను.

ముసల్మానుల భయాందోళనలను పారద్రోలుటకు మరియు వారి మనోధైర్యం కొరకు ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెనువెంటనే ఒక శుభవార్త కూడా అందించియుండిరి. అనగా ఇట్టి ఉపద్రవ కాలమునందు విశ్వాసము కృత్తికా నక్షత్రమునకు చేరియుండినను, అప్పుడు పారసీకులలో నుండి ఒక వ్యక్తి లేదా కొందరు ఆ విశ్వాసమును అచటినుండి తెచ్చి లోకుల హృదయాలలో స్థాపింతురు.

ముస్లిం సోదరులారా! విశ్వాసమును కృత్తికా నక్షత్రమునుండి తెచ్చు వ్యక్తినే హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మసీహ్ మౌవూద్, మహ్దీ మాహుద్ అని పిలిచిరి. కనుక ఇబ్నెమాజలో ఇట్లు హదీసుగలదు "లల్ మహ్దియ్యు ఇల్లా ఈసా" అనగా మహ్దీ, మసీహ్ రెండు ఒకరి బిరుదులే. ఈ అంతిమ కాలపు వాగ్దాత్తను న్యాయ నిర్ణాయకులుగా, న్యాయమును స్థాపించువారిగా, శిలువను రూపుమాపు వారిగా నుడివిరి. అతని కాలము నందు ఖడ్గయుద్ధములు నిషేధించబడునని వార్తనిచ్చుచూ ఇట్లు తెలిపిరి. "యజహుల్ హర్‌భ్" (బుఖారీ షరీఫ్ చూడుడు) అనగా ఆ యుగము కేవలము హృదయాలను పరిశుభ్రపరచి, శాంతిభద్రత నిచ్చు పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను ప్రచారము చేయు కాలమై యుండును, సత్యవంతులైన ఇమామ్ మహ్దీ ఆగమనము తరువాత, రమజాన్ మాసము నందు చంద్రునికి గ్రహణ తేదీలలో మొదటి రాత్రి, సూర్యునికి గ్రహణ తేదీలలోని మధ్య రోజు గ్రహణమేర్పడునని కూడా శుభవార్త నిచ్చియుండిరి. (దారెఖుత్నీ)

రెండు వేల సంవత్సరముల ముందు హజ్రత్ ఏసుక్రీస్తు ఇస్రాయిల్ సంతతి వైపు ప్రవక్తగా పంపబడియుండిరను విషయం తెలిసినదే. పవిత్ర ఖుర్‌ఆన్, సత్యహదీసుల ద్వారా వారు మరణించిరని ఋజువైనది. శుభవార్త నియ్యబడిన మసీహ్ మౌవూద్ వాస్తవమునకు ఇస్లాం సాంప్రదాయములోని వాడై హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దాస్యత్వములో పంపబడును. అతనిని గూర్చిన ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమిది. అనగా "ఓ ముస్లిం జనులారా! మీరతనిని ఎప్పుడు చూచిననూ శీఘ్రగతిలో అతని శిష్యత్వములో చేరుడు. అతనిని చేరుటకు మంచు దిబ్బలు మోకాళ్ళతో దాటవలసి వచ్చిననూ వెనుకాడకుడు, ఎందుకనగా అతడు అల్లాహ్ వాగ్దాత్త అయిన మహ్దీ".

కావున పదమూడవ శతాబ్దాంతములో అనేకమంది ధర్మపండితులు అల్లాహ్‌తో జ్ఞానము పొంది ఇమామ్ మహ్దీ వచ్చు కాలమును తెలిపియుండిరి.

అందులకే హజ్రత్ షాహ్ వలియుల్లాహ్ గారు ముహద్దిస్ దహెల్వీ రహమతుల్లాహి అలైహి ఇట్లు నుడివిరి. "ప్రళయ దినము ఆసన్నమైనది. ఇమామ్ మహ్దీ వచ్చుటకు సంసిద్ధముగా నున్నారు" అను విషయమును వైభవోపేతమైన నా అల్లాహ్ నాకు తెలిపెను (తఫ్‌హీమతే ఇలాహియ్యా)

ప్రియ సోదరులారా! అల్లాహ్ తాలా తమ వాగ్దానాలు, తమ ప్రియుడైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వివరించిన భవిష్యత్వాణులనన్నింటిని అనుసరించి పదునాల్గవ శతాబ్దారంభములో హజ్రత్ మిర్జాగులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాంను మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ పదవి నొసంగి పంపించెను. వారిట్లు ప్రకటించిరి.

"నేను అతని వైపు నుండి మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్‌నని, బహిర్గత, అంతర్గత స్పర్థల నిర్ణాయకుడినని నాకు అల్లాహ్ పవిత్ర పరిశుద్ధ సువార్త తెలిపెను".

(అర్బయీన్ మొదటి భాగము, పుట 3, రుహానీ ఖజాయిన్ సంపుటి 17, పుట 345)

వీరు క్రీ.శ. 1835 సంవత్సరము 1250 హిజ్రీలో జన్మించిరి. క్రీ.శ.1889లో అల్లాహ్ ఆజ్ఞానుసారము బైఅత్ గైకొనుట ప్రారంభించిరి. దాని కొరకు పది నిబంధనలను సూచించిరి. వాటిలో అల్లాహ్ తప్ప మరొకరిని ఆరాధించరాదని, అల్లాహ్, ప్రవక్త ఆదేశాలను అనుసరించవలెనని, పవిత్ర ఖుర్‌ఆన్‌ను పూర్తిగా స్వీకరించవలెనని, ప్రతి రోజు ఐదు పర్యాయములు నమాజ్ సలుపవలెనని హజ్రత్ ముహమ్మద్ (సల్లం) మేలును జ్ఞప్తియందుంచుకొని దురూద్ పంపవలెనని, మానవ సేవలో నిమగ్నమై యుండవలెనని ఇస్లాం నియమములను వివరించిరి.

వీరు క్రీ.శ. 1891లో ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్‌నని ప్రకటించిరి. వీరి సత్యనిరూపణ కొరకు అల్లాహ్ తాలా అనేక సంకేతములను చూపెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వివరించిన సూర్యచంద్రగ్రహణముల సంకేతములు తూర్పు దేశాలలో క్రీ.శ. 1894లోని రమజాన్ మాసములో పశ్చిమ ప్రపంచములో క్రీ.శ. 1895 లోని రమజాన్ మాసమునందు బహిర్గతమైనవి. దీనిని లక్షలాది మంది చూచిరి. అనేక పత్రికలు ప్రచురించి చర్చించినవి.

అజ్ఞాన ముస్లింలను తప్పుద్రోవ పట్టించుటకు వారిలో అనుమానాలు పుట్టించుటకు నవూజు బిల్లాహ్ అహ్మదీయులు, హజ్రత్ ముహమ్మద్ రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించరని, వీరి కలిమా, ఖిబ్లా, ఖుర్‌ఆన్ మొదలగునవి వేరని, నిందారోపణలు చేయుచూ, బూటకములు పలుకు వారి విషయమును కూడా స్పష్టపరచుట చాలా అవసరము.

జమాఅతే అహ్మదియ్యా స్థాపకులు హజ్రత్ మిర్జాగులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్‌గా సంప్రదాయ సందేశహరుల స్థానము, అల్లాహ్ నుండి పొందిన సువార్త, సంభాషణలను గూర్చి ఇట్లు నుడివిరి.

"ఈ గౌరవ స్థానము కేవలము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించుట వలననే నాకు లభించినది. నేను ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో లేని వాడనై, వారిని అనుసరించనిచో, నా కర్మలు ప్రపంచములో నున్న పర్వతములకు సమానమున్నను ఈ గౌరవస్థానము, అల్లాహ్‌తో మాటలాడు భాగ్యము లభించేది కాదు, ఎందుకనగా ఇప్పుడు ముహమ్మద్ ప్రవక్తృత్వము తప్ప ప్రవక్తృత్వములన్నియు అంతమైనవి, ధర్మ శాసనము కలిగిన ప్రవక్త ఎవరూ రాలేరు కానీ ధర్మ శాసనమునకు లోబడి నడుచుకోగల ప్రవక్త రాగలడు, అట్టి స్థితిలో వచ్చిన వారు ఇస్లాం సమాజములో నున్నవారగుదురు, గనుక నేను ఆ సమాజములోని వాడను, సందేశహరున్ని కూడ".

(తజల్లియాతె ఇలాహియ్యాహ్ – రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 411)

ఈ విధముగనే వీరు అల్లాహ్ ఆజ్ఞానుసారము (సూక్తి 56, అధ్యాయము అన్నూరు) ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారము ప్రవక్తృత్వ సంప్రదాయపు ఉత్తరాదికారత్వముకు పునాది వేసిరి. అది వాస్తవమునకు సత్యమైన ఇస్లామియా ఖిలాఫత్ మరియు ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖిలాఫత్ నీడ దానిని గురించి వారు "ఈ ఖిలాఫత్ ప్రళయము వరకు కొనసాగునని" (ఇన్షాఅల్లాహ్) నుడివియుండిరి.

నేటి ఇస్లామి విశ్వవ్యాపిత సోదర భావము, భాతృత్వము, జమాఅతే అహ్మదియ్యకు ఖిలాఫతే అహ్మదియ్య ద్వారా లభించిన గొప్ప భాగ్యము, ఫలితముగా తూర్పు, పశ్చిమమునన్నున్న అహ్మదియ్యులందరు ఒక శరీరమునకు సంబంధించిన ప్రాణము వలె ఒక పిలుపుపై నిలుచుదురు, కూర్చుందురు, వాస్తవమునకు ఇదియే ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన నిజమైన ఇస్లాం. కనుక రండి! ముందుకు సాగండి! అల్లాహ్ యొక్క ఈ పిలుపును మీరు అందుకోండి! దీనిని సాధించుటకై ప్రార్థనల ద్వారా సహాయము పొందుచూ, "మాకు సన్మార్గం చూపుము" అను దు:వాను తరచుగా చదువుట చాలా అవసరము, ఎందుకనగా 14 వ శతాబ్దము గడిచిపోయి 15వ హిజ్రి శతాబ్దము 35 వ సంవత్సరము సాగుచున్నది. అందువలననే జమాఅతె అహ్మదియ్యా స్థాపకులు చాలా బాధపడుచూ ఇట్లు నుడివిరి.

మరొకరు గాక మసీహ్ ఆసన్నమైయ్యే సమయమిదే ! నేను
రానిచో మరెవరైనా వచ్చేవారు!!
ఓ జాతి ప్రజలారా! రండి సూర్యుడుదయించెను. ఎంతకాలమని ఆ
అంధకారకూపంలో రాత్రింబవళ్ళు కూర్చుందురు.

( 12 పేజి తరువాత)

దూరముండదలచిన వానికి నలు వైపుల నుండి మరణము వచ్చే అవకాశమున్నది. అతని శవము కూడ సురక్షితముగా యుండదు".

**(ఫతహ్ ఇస్లాం:34)**

కనుక నేడు ముస్లిం సోదరులకు మేము చెప్పదలచినదేమనగా ఐక్యతను స్థాపించు ఖిలాఫత్, ధర్మమును పూర్తి చేయగల ఖిలాఫత్, ఇస్లాం ద్వితీయ వైభవము, ఇస్లాం అంతర్జాతీయ విజయమునకు ఆధారమైన ఖిలాఫత్ మానవుని చేతుల మీద కాక అల్లాహ్ చేతుల ద్వారా స్థాపించబడినది. దానిని అహ్మదియ్య ఖిలాఫత్ రూపంలో అల్లాహ్ తఆలా ప్రారంభించెను. దీని నీడన నిలబడి ప్రస్తుత కాలంలో దజ్జాలీ కుట్రలు, కుతుంత్రాల నుండి మోక్షము పొందవచ్చును.

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లు ఉపదేశించిరి.

"మీ ఐక్యత ఖిలాఫత్‌తో ముడిపడియున్నదని గుర్తుంచుకొనుము. ఒక్క సమాజమును సిద్ధము చేయు కార్యము అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించబడెను. ఇది మరెవ్వరితో సాధ్యము కాదు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసలను ఏకైక సమాజముగా సిద్ధము చేయు కార్యమును ఈ కాలములో అల్లాహ్ తఆలా అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించెనని అల్లాహ్ ప్రమాణము చేసి ఈ మస్జిదులో ప్రకటించుచున్నాను. దీనితో సంబంధము తెంచుకున్న వ్యక్తి ఒకే సమాజము నుండి తన బంధమును తెంచుకొనును. పుణ్యము పేరున చేసినను అతని ఏ ప్రయత్నము ఎన్నడు సఫలము కాదు".

**(ఖుత్బా జుమా 16 జూలై 1993 మస్జిద్ ఫజల్ లండన్)**

మన ప్రస్తుత ఇమామ్ సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ వార్షిక ఇజ్తిమా 2016 సందర్భమున తన సందేశములో ఇట్లు తెలిపిరి.

"ఇప్పుడు మీరు ఖిలాఫత్‌తో ముడిపడి యుంటెనే ధార్మిక, ప్రాపంచిక ప్రగతి, అభివృద్ధి పొందగలరని సదా గుర్తుంచుకొనుము. దీని ద్వారా మీరు ఐక్యతతో యుండగలరు. మీలో పరస్పరం ప్రేమ వృద్ధి చెందును. ... వాస్తవానికి ఖిలాఫత్ అల్లాహ్ తఆలా తరపున అందించబడిన ఒక గొప్ప వరము. అల్లాహ్ తఆలాయే ఖలీఫాను నియమించును. ఇరు వైపుల ప్రేమను కూడ అల్లాహ్ తఆలాయే ఏర్పరచును. ఇతరులెవరైనా చూడదలచినచో అతనికి ఈ సాక్ష్యమే సరిపోవును. అనగా ప్రతి శుక్రవారము రోజున ఇటు లండన్‌లో నా ఖుత్బా జరుగుచుండగా అటు ప్రపంచవ్యాప్త అహ్మదీయులందరు పూర్తి ఏర్పాట్లతో టి.వి. ముందు కూర్చొని ఎమ్.టి.ఏ. ద్వారా ప్రత్యక్షముగా దానిని వింటుంటారు. ఇంకా గృహములలో, మస్జిదులలో ఖుత్బా గురించి చర్చించుకుంటారు. ఇలా తమ ధార్మిక, ఆధ్యాత్మిక ప్రగతికి తగు ప్రయత్నములు చేయుదురు. ఇస్లాం ఈ ఐక్యతనే తన విశ్వాసులలో పుట్టించదలచెను. ఈ ఉద్ధేశము అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా అద్భుతంగా పూర్తగుచున్నది".

కనుక ప్రస్తుత కాలములో ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ ద్వార మాత్రమే ప్రపంచ ముస్లిముల ఐక్యత, ముస్లిం సమాజనేకీబావము ముడిపడియున్నది. ఇక ముందు ప్రపంచ శాంతి స్థాపన కూడ అల్లాహ్ తఆలా ఏర్పాటు చేసిన ఖిలాఫత్‌పైనే ఆధారపడియున్నది. మేమి విషయమును ఎంతో గట్టిగా, నమ్మకముతో చెప్పగలము. ఎందుకనగా శాంతి స్థాపన కొరకు ప్రపంచములో నేటి వరకు చేయబడిన ప్రయత్నములన్నియు ఎన్నడు సఫలం కాలేదు. భవిష్యత్తులో కూడ ఈ ప్రయత్నములు ఐక్య రాజ్య సమితి స్థాయిలో జరిగినను, ప్రాంతీయ స్థాయిలో జరిగినను ఎన్నడు సఫలము కావు. ఎందుకనగా ప్రపంచములో శాంతి స్థాపన కొరకు చేయబడు ప్రతి కృషి స్వార్థము, అన్యాయము, అధికారమును కొనసాగించుటకు జరుగుచున్నది. వారి యుద్ధములు శాంతి స్థాపన కొరకు కాక వనరులను ఆక్రమించుకొనుటకు, తమ లాభముల రక్షణ, హద్దులు దాటి ప్రతీకారము తీర్చుకొనుట లేదా తమ వ్యతిరేకులను అవమానించి సర్వ నాశనం చేయుటకు జరుగుచున్నవి. వారి నాయకులు తమ గృహములో మాత్రము శాంతిని కోరుచున్నారు. కాని ఇతరుల గృహములలో రగిలిన అగ్ని పట్ల వారికి ఎలాంటి శ్రద్ధ లేనే లేదు.

ఈ పరిస్థితులకు అనుగుణంగా నేడు సంపూర్ణ న్యాయము, నిస్వార్థ మార్గదర్శనము చేయగల పిలుపు ఏదైనా యున్నదంటే అది అల్లాహ్ తఆలా ఈ కాలములో పంపిన న్యాయమూర్తి, నిర్ణయాధికారి పిలుపే. అతడు మాత్రమే న్యాయముతో విభేదాలను తీర్మానించును. ఏ చలాకీతనము, తెలివితేటలు తుదకు సత్య ప్రయత్నములు కూడ అంతర్జాతీయ సంక్షోభము నుండి ప్రపంచమును కాపాడుటలో సఫలము కాజాలవు. న్యాయమూర్తి, నిర్ణయాధికారి అయిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత వారి పిలుపు ఇప్పుడు వారి ఉత్తరాకాధికారి పిలుపే. ఆ చెలిమ నుండే దాహము తీర్చుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తీసుకొచ్చిన ఆ కాంతితోనే చూచును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా ఖిలాఫత్ స్థాపన వాగ్దానమును పూర్తి చేసినట్లే కేవలం ఖిలాఫత్ ద్వారనే ప్రపంచములో శాంతి స్థాపన అను ఈ వాగ్దానమును కూడ పూర్తి చేయునని మేము విశ్వసించు చున్నాము. ఒక ధార్మిక మార్గదర్శకుని అనర్థ కోరికగా మీరు దీనిని భావించవచ్చు. కాని ఈ విషయము పూర్తి అగునట్లు ప్రపంచము ఒక రోజు చూడునని నేను నమ్ముచున్నాను. ఇన్ షా అల్లాహ్." **(ఖితాబ్ మన్‌హోయిమ్ జర్మని 2010)**

ప్రస్తుత సంక్షోభము గురించి హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా వివిధ ప్రాంతములలో విభిన్న కోణములో ప్రపంచమునకు మార్గదర్శనము చేసిరి. శాంతి స్థాపన కొరకు ఇస్లామీయ బోధనలను స్పష్టము చేసినారు. ఈ సంక్షోభ కారణాలు, దీని పరిధి, దీని ఫలితములు, దీని నుండి మోక్షము పొందు మార్గములను వివరముగా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా తెలిపిరి. వారు కేవలం మార్గదర్శనము చేయడమే కాక ఆచరణాత్మక చర్యలు కూడ చేపట్టిరి. ఈ సంక్షోభము, దీని భయంకర ఫలితముల నుండి పదే పదే ప్రపంచ నాయకులను హెచ్చరించిరి. నేటికి నాలుగు సంవత్సరముల క్రితం 2012 సం॥ లో ప్రపంచ సంక్షోభము, అణు యుద్ధపు ప్రమాదముల గురించి తెలుపుటకు ప్రపంచ నాయకులకు ఉత్తరములు వ్రాసిరి. వీరిలో ఈరాన్, సవూది అరబ్, ఇస్రాయీల్, కెనడా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా, జర్మని నాయకులు కూడ యుండిరి. ఈ మార్గదర్శనము స్వార్థము కూడినది కాదు, భయముతో కాదు కేవలం ప్రజా శ్రేయస్సు, కరుణతో కూడినది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. "నేను ఏ ఏ నాయకులకు ఉత్తరములు వ్రాసినానో, వారు ఉత్తరములకు ప్రాధాన్యతనిస్తారా లేదో నాకు తెలియదు. వారి ప్రతిస్పందన ఎలా యున్నా. ఖలీఫా, ప్రపంచములోని లక్షల మంది అహ్మదీయుల ఆధ్యాత్మిక మార్గదర్శకునిగా ప్రపంచ భయంకర స్థితి గురించి మనోభావాలు, అభిప్రాయలను వారికి తెలుపుటకు ప్రయత్నించినాను. నా స్వంత భయము వలన నేనీ మనోభావాలను తెలుపక కేవలం ప్రజల పట్ల నిస్వార్థ ఆప్యాయత వలన తెలిపినానని స్పష్టము కావలెను. ఈ ప్రజా ప్రేమను మానవజాతులందరికి దయామయులుగా పంపబడిన ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు ప్రతి నిజమైన ముస్లింలో పుట్టించి, పెంచెను".

**(పీస్ కాన్ఫరెన్స్ క్రీ.శ. 2012)**

పాఠకులారా! ప్రపంచ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రత్యేకంగా సీరియా, ఇరాక్, యమన్ తీవ్ర క్లిష్ట పరిస్థితుల దృక్పథంలో రష్యా, అమెరికా జోక్యము వలన మూడవ ప్రపంచ యుద్ధము మన తలలపై రుద్దబడుచున్నదని తెలుస్తున్నది. రష్యా, అమెరికా, యూరప్, సవూదియ, ఈరాన్, ఇతర వివిధ అరబ్ దేశములు సీరియా వాసుల ఆపదను పూర్తిగా మరచిపోయి తమ తమ స్వార్థముల కొరకు ఏదో ఒక వర్గమునకు సహకరించుచున్న విషయము కూడ ఒక బహిరంగ వాస్తవమే. సీరియా గురించి మార్గదర్శనము చేయుచు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

''సీరియాలో ఏమి చేయవలెను ? హింస, దౌర్జన్యము కొనసాగుచున్నట్లు ప్రపంచము చూచినచో, సీరియా ప్రజలు సహాయము కొరకు అలమటించుచున్నచో పొరుగు దేశములు కలిసి ఆ హింస, దౌర్జన్యమును నివారించవలెను. తమ స్వంత, రహస్య లాభములను పొందుటకు ప్రయత్నించే బదులు స్థానిక ప్రజల శాంతి, సంతోషమును మాత్రమే దృష్టిలో యుంచుకోవలెను. సీరియా పరిస్థితులలో ఏ చర్యలు చేపట్టవచ్చునో ఈ మధ్యనే ఇస్రాయీలి అధ్యక్షులు షమ్‌వూన్ పీర్స్ గారొక వివేకవంతమైన అభిప్రాయమును వెల్లడించిరి. వారిట్లనిరి. ప్రభుత్వమును తొలగించేందుకు యూరప్ దేశముల జోక్యము బదులు ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యములో

అరబ్ సైన్యముతో కూడిన శాంతి సైన్యము మాత్రమే పంపవలెను. ... ఇంకా వారిట్లనిరి. అరబ్ లీగ్ స్థానిక సంస్థ కూడ యున్నది. సీరియాలో న్యాయబద్ధమైన ప్రభుత్వము ఏర్పాటు చేయుటకు అది క్రియాశీల పాత్ర పోషించవలెను. వివేకంతమైన విషయము లేదా అభిప్రాయము ఎక్కడి నుండి లభించినా తీసుకోవాలని ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించినారు. ... కాని శాంతి మార్గములో స్వయాన అరబ్ దేశములలో గల పూర్తి లేదా పాక్షిక అన్యాయము ఒక పెద్ద అడ్డంకిగా మారినది. వారు కనీసం తమ పౌరుల పట్ల న్యాయముతో వ్యవహరించనప్పుడు ఇతర దేశములలో ఎలా న్యాయమును స్థాపించగలరు". **(పీస్ కాన్ఫరెన్స్ 2013)**

ఈ విశ్వవ్యాప్త సంక్షోభ ఫలితము ఎలా యుండుననే విషయాన్ని స్పష్టమైన పదాలలో హుజూరె అన్వర్ ఇట్లు తెలిపిరి. "ప్రపంచము ఎంతో వేగంగా ఒక ప్రపంచ యుద్ధము వైపు పరుగెడుచున్నదని నేను ఎన్నో సంవత్సరముల నుండి హెచ్చరించుచున్నాను. ... ఈ యుద్ధమును నివారించుటకు ఇప్పటికి మన దగ్గర కొంత సమయము గలదని నేను భావించుచున్నాను. నేనింతకు ముందు చెప్పినట్లు తమ స్వార్థములను వీడి నీతి, నిజాయితితో వ్యవహరించుటయే దీని పరిష్కారము. ఉగ్రవాద సంస్థలకు ఆర్థిక, ఇతర మార్గముల ద్వార సహాయమును నిలుపుదల చేయవలసిన అవసరమున్నదని గట్టిగా చెప్పినాను. కాని ఈ కోణంలో పూర్తిగా కృషి చేయబడుచున్నదని చెప్పలేము. ఇప్పుడే వాల్ స్ట్రీట్ జనరల్‌లో ఒక నివేదిక ప్రచురితమైనది. చాలా భారీ మొతాదులో ఇరాక్ కేంద్ర బ్యాంక్ నుండి వేలంలో దాయిష్ డాలర్లను పొందుచున్నది. ఈ డాలర్లు అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ నుండి నేరుగా ఇరాక్ చేరుచున్నవి. .... ఇదే విధముగా వివిధ దర్గములు చమురు కొనుగోలు చేయడమే కాక తుదకు ప్రభుత్వములు కూడ దాయిష్ నుండి చమురు కొనుగోలు చేయుచున్నట్లు అందరికి తెలిసిన విషయమే. ఈ వ్యాపారము ఎందుకు ఆగలేదు ? ఇటువంటి వ్యాపారము గురించి కఠినమైన ఆంక్షలు ఎందుకు విధించలేదు ? నూనె కొనుగోలు చేసేటప్పుడు ప్రవర్తనల సూత్రములను విస్మరించుచున్నారని అర్థమగుచున్నది".

**(పీస్ కాన్ఫరెన్స్ 2016)**

గౌ॥ పాఠకులారా! ప్రస్తుత భయంకరమైన పరిస్థితులు చాలా వేగంగా మూడవ ప్రపంచ యుద్ధమును ఆహ్వానించుచున్నాయని గత అనేక సంవత్సరముల నుండి హుజూరె అన్వర్ ప్రపంచానికి సూచించుచున్నారు. ఇప్పుడైతే ప్రపంచము మూడవ ప్రపంచ యుద్ధము వైపు వెలుచున్నదని వివిధ సైన్య, రాజకీయ నాయకులు కూడ అంగీకరించుచున్నారు. సీరియాలో భూ సైన్యమును దింపడం మూడవ ప్రపంచ యుద్ధమునకు కారణము కావచ్చునని ఈ సంవత్సరం ఫిబ్రవరిలో రష్యా హెచ్చరించినది. ఇంగ్లాండ్ పత్రికలు కూడ ఇప్పుడు మూడవ ప్రపంచ యుద్ధమును ప్రస్తావించుచున్నాయి. మూడవ ప్రపంచ యుద్ధమును నివారించుటకు హుజూరె అన్వర్ ఇచ్చిన సలహాలలో చాలా ముఖ్యమైనది ఏమనగా ఇస్లామీయ సూత్రముల అనుసారము ప్రపంచములో న్యాయము, నిజాయితిని స్థాపించుట. నీతి, నిజాయితిని ఎలా స్థాపించాలి, ఇస్లాం దీని గురించి ఎటువంటి పరిష్కారమును చూపినది అను విషయమును హుజూరె అన్వర్ గత సంవత్సరం జాపాన్ పర్యటన సందర్భంగా టోక్యోలో చేసిన ఉపన్యాసములో ఇస్లాం ఈ మారగ్దర్శక సూత్రములను ప్రస్తావించినారు.

"భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, సహజ వనరులను ఆక్రమించుటకు యుద్ధము చేయుట ఎట్టి పరిస్థితిలో సమంజసము కాదని ఇస్లాం బోధించును. యుద్ధ కాలములో నేరమును బట్టి శిక్ష యుండవలెను, కాని హద్దులు దాటకూడదని అన్నహ్ల్ అధ్యాయములోని 127వ సూక్తిలో పవిత్ర ఖుర్ఆన తెలిపెను. యుద్ధము తరువాత క్షమించుట, సహనము పాటించుట అధిక మేలైన విషయమని పవిత్ర ఖుర్ఆన్ సూచించెను. ఇంకా రెండు దేశముల మధ్య సంబంధములు బెడిసికొట్టి యుద్ధ సన్నాహాలు జరుగుచున్నప్పుడు ఒక పక్షము శాంతిని కోరినచో ఆ ప్రతిపాదనను వ్యతిరేక పక్షము తప్పక అంగీకరించాలని అన్ఫాల్ అధ్యాయములోని 62వ సూక్తిలో సూచించెను. అల్లాహ్‌పై నమ్మకముంచుకోవలెను. ఇటువంటి స్థితిలో దాని ఉద్దేశము, వినమ్రత గురించి అనుమానించక శాంతియుతంగా పరిష్కరించుకొనుటకు ప్రయత్నించాలని పవిత్ర ఖుర్ఆన్ సూచించెను. ... అల్‌మాయిదహ్ అధ్యాయములోని 9వ సూక్తిలో అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. ఏ జాతి శత్రుత్వము కూడ మిమ్ములను నీతి, నిజాయితితో కూడిన సూత్రముల నుండి దూరము చేయుటకు కారణము కాకూడదు. ఎంతటి కష్టతరమైన పరిస్థితులు ఎదురైనను న్యాయబద్ధమైన సూత్రములను పాటించాలని ఇస్లాం బోధించును. వాస్తవానికి న్యాయము ద్వారనే సంబంధములు మెరుగై యుద్ధ కారణాలను ముగించవచ్చును. ... శాంతి స్థాపన కొరకు ఒక మహా గొప్ప సూత్రము అల్ హుజరాత్ అధ్యాయములోని 10వ సూక్తిలో ప్రస్తావించబడెను. అనగా దేశములు లేదా పక్షముల మధ్య వివాదము ఏర్పడినచో మూడవ పక్షము ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుటకు కృషి చేయవలెను. ఏకాభిప్రాయము కుదిరిన తరువాత ఏదేని పక్షము ఒప్పందమును ఉల్లఘించినచో ఇతర దేశములు కలిసి, అనివార్యమైనచో శక్తిని ఉపయోగించి కూడ క్రూరున్ని నివారించవలెను. కాని క్రూరుడు శాంతించగానే అనవరసముగా అతన్ని ఇబ్బంది పెట్టక ఒక స్వతంత్ర దేశము, సమాజము వలె అభివృద్ధి చెందనివ్వవలెను. నేటి కాలములో ఈ సూత్రము ప్రత్యేకంగా పెద్ద శక్తులు, ఐక్య రాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలకు ఎంతో ముఖ్యము. వారీ విషయములను పాటించినచో ప్రపంచములో నిజమైన శాంతి, న్యాయమును స్థాపించవచ్చును. అనవసర ఆందోళనలు వాటంతట అవే అంతమైపోవును". **(ఖితాబ్ టోక్యో 2015)**

మరల ఇట్లనిరి. "ఇస్లాం సూత్రానుసారము మొత్తం ప్రపంచమును సంఘటితం చేయుటకు మనము కృషి చేయవలెను. ఆర్థికంగా ప్రపంచమును సంఘటితం చేయవలెను. వ్యాపారము, లావా దేవీల పరంగా ప్రపంచమును సంఘటితం చేయవలెను. ప్రయాణము గురించి స్వతంత్రత, ప్రస్థానము గురించి ఏకాభిప్రాయము, కార్యాచరణ రూపొందించవలెను. అనగా విభేదముల బదులు ఐక్యత ఏర్పడేందుకు దేశములు పరస్పరం సహకరించుకోవలెను. ఇలా చేసినచో అతి త్వరలో ప్రస్తుత వివాదములు అంతమై వాటి బదులు శాంతి, పరస్పర గౌరవము ఏర్పడిటన్లు మీరు చూచెదరు. కాని న్యయబద్ధంగా వ్యవహరించుట, ప్రతి దేశము తన బాధ్యతను గ్రహించుట తప్పనిసరి".

**(ఐరోపా పార్లమెంట్‌తో ఉపన్యానము 2012)**

నేడు ప్రపంచములో శాంతి గురించి ఇస్లాం సూత్రములను ప్రవేశపెట్టి ప్రపంచమునకు సరియైన మార్గదర్శనము చేయు అనుగ్రహము ఎవరికైనా లభించుచున్నదంటే అది కేవలం అహ్మదియ్యా జమాఅత్ ఐదవ ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా గారికే లభించుచున్నది. వారు తమ దైవ ప్రసాదిత వివేకము, దూరదృష్టితో శాంతి స్థాపన కొరకు రాత్రింబవల్లు కృషి చేయుచున్నారు. ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాపత్ ద్వారనే భవిష్యత్తులో ప్రపంచములో శాంతి స్థాపించబడినట్లు ప్రపంచము చూడునని మా నమ్మకము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో గొప్పగా ఇట్లనిరి.

آگ ہے پر آگ سے وہ سب بچائے جائیں گے　　جو کہ رکھتے ہیں خدائے ذوالعجائب سے پیار
اب اسی گلشن میں لوگو راحت و آرام ہے　　وقت ہے جلد آؤ اے آوارگانِ دشت خار

అనగా అగ్నియే కాని మహిమలు గల అల్లాహ్‌ను ప్రేమించువారందరు ఆ అగ్ని నుండి రక్షింపబడుదురు. ఇక ఈ తోటలోనే ప్రజలకు సుఃఖ సంతోషాలు లభించును. ఓ మార్గభ్రష్టులారా! ఇంకా గడువు యున్నది. కనుక తొందరగా రాగలరు.

واٰخر دعوانا ان الحمدللہ رب العلمین

**123వ జల్సా సాలాన ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 31 AUG 2017 Issue No. 35

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌తోనే ముస్లిముల ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును

**ఉపన్యాసము : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్,**

**ఉపన్యాసకులు:** గౌ॥ ముహమ్మద్ కరీముద్దీన్ షాహిద్ ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్

**(చివరి భాగం)**

మౌలానా సయ్యద్ అబుల్‌హసన్ అలి నద్వీ “15వ శతాబ్దిలో ఇస్లాం ప్రపంచ పది సూత్రముల కార్యక్రమము” శీర్షికన ఇట్లు వ్రాసినారు.

“ఏ ముస్లిం ఖిలాఫత్ అనివార్య సంస్థ, పవిత్ర వ్యవస్థను స్థాపించాలని ముస్లిములు ఆదేశించబడిరో దానినే నేడు వారు కోల్పోయినారు. దానిని పోగొట్టుకొనిన నష్టపరిహారమును విభిన్న రకాలుగా వారు చెల్లించుచున్నారు”.

**(అఖ్బార్ తామీరె హయాత్ లఖ్నో క్రీ.శ. 25 అగస్టు 1988)**

అహ్లె సున్నత్ వల్ జమాఅత్ అధికారిక పత్రిక ”జిద్దో జహద్” లాహోర్ డిసంబర్ 1960 తేదీన ఇట్లు అభిప్రాయపడెను. “ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ పరంపరను ముగించి ముస్లిములు తమ స్వార్థము కొరకు తమ పై అన్నిటికంటే పెద్ద దౌర్జన్యము చేసుకున్నారు. వెళ్లి గడ్డి తిని తమ కడుపు నింపుకొమ్మని ముస్లిం సమాజమును గొర్రెల వలె అరణ్యములోకి నెట్టినారు. ముస్లిములు విడిపోకుండా వారిని ఒక కేంద్రముపై కూడబెట్టే, ఒక లక్ష్యము నియమించి వారి సంస్థాపరమైన శక్తిని రక్షించేందుకు ఖిలాఫత్ ఏకైక మార్గముగా యుండెను”.

“తన్జీమ్ అహ్లె హదీస్” వారపత్రిక లాహోర్ సంపాదకులు ఇట్లు వ్రాసిరి.

“జీవితములోని ఈ చివరి క్షణాలలో కడూ ఒక్క సారి ప్రవక్తృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ దృశ్యమును చూచినచో ముస్లిం సమాజ అదృష్టము చక్కదిద్దే అవకాశము రావచ్చును. కలత చెందిన అల్లాహ్ మరల రాజీ పడవచ్చును. సుడిగుండములో చిక్కుకున్న ముస్లిం సమాజ ఈ పడవ బహుశ దాని పిడికిలి నుండి బయట పడి సురక్షిత ఒడ్డుకు చేరవచ్చును. లేనిచో ప్రపంచములోని ప్రతి అధికారమునకు సానుకూలంగా ప్రయత్నించినారు, కాని ఇస్లాం విజయము, పవిత్ర ఖుర్ఆన్ అధికారము కొరకు ఏమి చేసినారని అడుగును”

**(తన్జీమ్ అహ్లె హదీస్” వారపత్రిక లాహోర్ 12 సెప్టెంబర్ 1969)**

“ఇస్లామిక్ దావా సెంటర్” ఇట్లు వ్రాసెను.

“ముస్లిములు నేడు అన్ని విధాలా అవిశ్వాసుల అధీనములో యున్నారు. యుగొస్లావియాలో ముస్లిములు బహిరంగంగా హతమవడం లేదా ఇథోపియా, సోమాలియాలో కరువు, పాకిస్తాన్‌లో బహిరంగ రక్తపాతం లేదా కశ్మీర్ సమస్యలు కావచ్చును. ... నలు వైపులుగా ముస్లిములు నేడు ఆపదలో యున్నారు. ఈ సమస్యలన్నిటికి ఒక్కటే పరిష్కారము గలదు. అదే ఖిలాఫత్ స్థాపన. ఖిలాఫత్ స్థాపన, వారికి ఒక్క ఖలీఫా నియమితుడగుట ప్రపంచవ్యాప్త ముస్లిములందరి బాధ్యత. దానిని వీడుటను గొప్ప వైభవోపేతుడైన అల్లాహ్ నిషేధించెను. ఇది ఎటువంటి బాధ్యతనగా ఒక ముస్లిం ఇష్టము, అయిష్టముతో దీనికి సంబంధము లేదు. ఈ బాధ్యతను పూర్తి చేయుటలో నిర్లక్ష్యము, సోమరితనము, అశ్రద్ధ పనికిరాదు. అల్లాహ్ తఆలా ఖిలాఫత్‌కు ఎంత ప్రాధాన్యత ఇచ్చెననగా ఇందులో నిర్లక్ష్యము వలన అల్లాహ్ కఠినమైన శిక్ష విధించును”.

**(నిదాయె ఖిలాఫత్ 29 సెప్టెంబర్-12 అక్టోబర్ 1992)**

గౌ॥ పా॥ ముస్లిం ఉలమాలు, మేధావులు ఖిలాఫత్ కోరిక వరకే పరిమితం కాక ఏదో ఒక రకంగా ముస్లిం సమాజములో ఐక్యత ఏర్పడాలని శత విధాలా ప్రయత్నములు చేసినారు. కాని అసఫలము, పరాజయము వారికి ఎదురైనది. వారి ప్రయత్నముల నిరాశ కలిగించిన ఫలితముల గురించి అల్లామా సయ్యద్ సులేమాన్ నద్వీ సమాజ ఐక్యతపై అనుభవాలను ప్రస్తావించుచు ఇట్లు వ్రాసిరి. “ముస్లిముల రాజకీయ విభేదము ఇప్పుడు దాగియున్న విషయము కాదు. మనము గతములో ముస్లిం లీగ్‌ను ఏర్పాటు చేసినాము. ఆ తరువాత ఖిలాఫత్‌ను ఏర్పాటు చేసినాము. మరల జమ్ఇయ్యత్‌ను నెలబెట్టినాము. అనంతరం ముస్లిం కాన్ఫరెన్స్‌ను స్థాపించినాము. ఆ తరువాత ఇహ్రార్ మైదానములోకి వచ్చినది. వారిలోని ప్రతి ఒక్కరు ముస్లిముల రాజకీయ ప్రతినిధిగా ప్రకటించుకున్నారు. ప్రతి ఒక్కరు జాతి మొత్తానికి వ్యాఖ్యాతగా ప్రకటించుకొనెను. ఇటువంటి స్థితిలో ఇప్పటి వరకు ముస్లిముల ఏ కార్యక్రమము కూడ ఆచరణకు నోచుకోలేదు, ఇక ముందు కూడ నోచుకోదు. ముస్లిములకు సంస్కరణ ఆహ్వానము ఇచ్చే ముందు ఈ చిక్కుముడులను ఓడించడం, విఫలం చేయవలసిన అవసరమున్నది. వాటిలోని కొన్నిటిని సమాధి చేయవలెను, మరి కొన్నిటి ఉద్దేశములను మార్చివేయవలెను. ఒక్క సంస్థను మాత్రమే కొనసాగించవలెను”.

**(రిసాలా మఆరిఫ్ సెప్టెంబర్ 1993)**

యదార్థమేమనగా అంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారము ముస్లిముల విద్యావంతులు ఆకాశము క్రింద నీచమైన ప్రాణులుగా మారినప్పుడు వారితో సమాజ ఐక్యతను ఆశించుట అవివేకమగును. ఎందుకనగా హృదయములను కలుపుట, వారిలో పరస్పర ప్రేమానురాగము, ఆప్యాయత కల్పించుట, అనంతరం మొత్తం సమాజములో ఐక్యత, ఏకీభావమును సృష్టించుట అల్లాహ్ తఆలా అవతారులు, సందేశహరులు చేయుదురు. ఇందుకు అల్లాహ్ తఆలా పదునాలుగవ శతాబ్ద ఆరంభములో అల్లాహ్ ఖలీఫా మహ్దీ, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. ఆ మహా గొప్ప ఖలీఫాను

اِجْمَعُوْا مَنْ فِی الْاَرْضِ مِنَ الْمُسْلِمِیْنَ لِیَجْتَمِعُوْا عَلٰی دِیْنٍ وَّاحِدٍ **(తజ్కిరహ్:490)**

అనగా భూమిపై నున్న ముస్లిములందరిని ఒక్క ధర్మముపై సమావేశపర్చుమని ఆదేశించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“ప్రపంచములోని వివిధ ప్రాంతములలో అనగా యూరప్ అయినను, ఆసియాలో నివసించుచున్నను సత్యస్వభావము కలగిన ప్రజలందరిని దైవ ఏకత్వము వైపు ఆకర్షించుట, అతని దాసులందరిని ఒక్క ధర్మముపై కూడబెట్టాలని అల్లాహ్ తఆలా ఆదేశించుచున్నాడు. ఇదే అల్లాహ్ తఆలా ఉద్దేశము. ఇందుకే నేను పంపబడినాను”.

**(అల్ వసియ్యత్)**

ఇదే విధముగా మరో చోట వారిట్లనిరి. “ఈ కాలపు సురక్షితమైన కోటను నేను. నాలో ప్రవేశించిన వాడు దొంగలు, దోపిడీదారులు, కఠినులు, క్రూరుల నుండి తన ప్రాణమును రక్షించుకొనును. కాని నా గోడల నుండి

**( 12 వ పేజిలో చదువుము)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz